ప్రజాశక్తి

ఆదివారం 22 సెప్టెంబర్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

కూరగాయల ధరలకు రెక్కలు

క్యారెట్ రూ.80, వంకాయ రూ.50, బీరకాయ రూ.80, దోసకాయ రూ. 50

ప్రజాశక్తి- గన్నవరం : వరదలు పోయినా వాటి దెబ్బకు కూరగాయ తోటలు దెబ్బతినడంతో మార్కెట్లో కూరగాయల ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. 15 రోజుల్లో వీటి ధరలు ఒకటికి రెండు రెట్లు పెరిగాయి. కొన్నింటి ధరలు వింటేనే భయం వేస్తోంది. ఇలాగైతే జీవనం కష్టమని మహిళలు వాపోతున్నారు. కూరలు వండలేని వారు పచ్చడి మెతుకులతో సరిపెట్టుకోవాల్సిందే. గన్నవరం ప్రాంతంలో బీర, దోస, వంకాయ తోటలున్నాయి. వాటిలో పంట ఇప్పుడే సాగు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. విజయవాడ సమీప గ్రామాలు, హనుమాన్ జంక్షన్ ప్రాంతాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకుంటున్నారు. వ్యాపారుల వద్ద మరింతగా రేట్లు రేగిపోతున్నాయని అంటున్నారు. పది రూపాయలున్న సొరకాయ రేటు రూ.30కి పెరిగిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కూరగాయల రేట్లను పరిశీలిస్తే... బీరకాయ కిలో 80, దోసకాయ కిలో 40, క్యారెట్ 80, వంకాయ కిలో 50 రూపాయలు, బెండకాయ కిలో 50 రూపాయలు, టమాట కిలో 100, పచ్చిమిర్చి కిలో రూ150గా ఉన్నాయి.

ధరలతో పరేషాన్ : చిన్న

వంకాయలు కిలో రూ.50కి పెరగడంతో కూర వండలేని పరిస్థితి వచ్చింది. మిగిలిన కూరగాయలూ కిలో 40 నుంచి 80 వరకు ధరలు పలకడంతో మరింత ఇబ్బంది అవుతుంది. సామాన్యులు కూరలు వండాలంటే ఆలోచించాల్సి వస్తుంది. ధరలు తగ్గితేనే వంకాయ కూరవండేది.

ఈ ధరలు నియంత్రణకు చర్యలేవీ : ధర్మారావు

భారీగా పెరిగిన కూరగాయల ధరలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. చికెన్ కిలో రూ.260లకు అమ్ముతుంటేనే అమ్మో అంటున్నాం. ఇప్పుడు కిలో క్యారెట్ రూ.40 నుంచి రూ.80కి పెరిగింది. బెండ, బీర రూ.50 నుండి 60కు చేరింది. ఇలాగైతే సామాన్యుల జీవనం కష్టంగా మారుతుంది.

అధికారులు చర్యలు తీసుకోవాలి : లలిత కుమారి

అధికారులు రంగంలో దిగి కూరగాయల రేట్లు తగ్గించాలి. రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసి జనాలకు అందేలా చూడాలి. దళారుల వద్ద తగ్గేలా చర్యలు తీసుకోవాలి. పెరిగిన కూరగాయల ధరలతో హోటళ్లలోనూ భోజనం రేట్లు పెంచారు.

ముంపు నష్టం నమోదుకు మరో అవకాశం

● 25న బాధితులకు పరిహారం ● కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ అర్బన్‌కు సంబంధించి 179 సచివాలయాల పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో నష్ట గణన ప్రక్రియ నిర్వహించామని, అయితే నష్టం కలిగిన ఏ ఒక్కరూ మిగిలిపోకూడదనే ఉద్దేశంతో వివరాల నమోదుకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం సచివాలయాల్లో ఎన్యుమరేషన్ జాబితాలను ప్రదర్శిస్తామని తెలిపారు. ఇంకా ఎవరైనా మిగిలిపోతే ఆయా సచివాలయాలను, ప్రత్యేక అధికారులను సంప్రదించి ఎన్యూమరేషన్ చేయించుకోవాలని సూచించారు. ఆది, సోమవారాల్లో సచివాలయాల పరిధిలోనే వార్డు ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక ఐఎఎస్ అధికారులు కూడా తుది దశ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం నాటికి తుది జాబితాలను రూపొందించి పంపాలని ఇప్పటికే ఆయా వార్డుల ప్రత్యేక అధికారులను ఆదేశించినట్లు వివరించారు. ఈనెల 25న బాధితులకు పరిహారం అందించాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు తెలిపారు. నష్టగణన వివరాల నమోదు ప్రక్రియను రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

నేడు, రేపు నష్ట గణన లబ్ధిదారుల జాబితాల ప్రదర్శన

ఆదివారం, సోమవారాల్లో వరద ప్రభావిత ప్రాంతాల సచివాలయాల్లో ఎన్యుమరేషన్ లబ్ధిదారుల జాబితా ప్రదర్శించనున్నట్లు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. లెక్కింపులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతాలైన 32 వార్డులో ఉన్న సచివాలయాల్లో ఆదివారం సెలవు దినమైనప్పటికీ సచివాలయాలు తెరిచే ఉంటాయని, అధికారులంతా అందుబాటులో ఉంటారని తెలిపారు. అభ్యంతరాలను వెంటనే సీనియర్ అధికారికిగానీ, జిల్లా అధికారికిగానీ ఆ సచివాలయంలోనే తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, చిత్రంలో డి.వి.కృష్ణ, డి.కాశీనాథ్

వరదలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- బాధితులను ఆదుకోవాలి
- తక్షణమే అఖిలపక్షం వేయాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

వార్త మెయిన్‌లో

ముఖ్య అతిథులు

శ్రీ ఎం.ఎ.బేబి, సిపిఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు, కేరళ మాజీ విద్యా మంత్రి
శ్రీ బి.వి.రాఘవులు, సిపిఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు
శ్రీ కె.పార్థసారథి, గృహ నిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి, టిడిపి నాయకులు
శ్రీ బొత్స సత్యనారాయణ, ఎంఎల్‌సి, వైసిపి నాయకులు
శ్రీ మతి వై.ఎస్.షర్మిల, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు
శ్రీ కె.రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి
శ్రీ ఎం.ఎ.గఫూర్, సిపిఐ (యం) కేంద్ర కమిటీ సభ్యులు
శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ మంత్రివర్యులు
శ్రీ శీరం రమేష్, ఆమాద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్
శ్రీ విద్యా సాగర్, వి.సి.కె. రాష్ట్ర అధ్యక్షులు
శ్రీ బి.బంగార్రావు, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ కార్యదర్శి
శ్రీ జాస్తి కిషోర్ బాబు, సిపిఐ (ఎంఎల్)
శ్రీ కాటం నాగభూషణం, ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి
శ్రీ జానకి రాములు, ఆర్ఎస్‌పి
శ్రీ జయవర్ధన్, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి
శ్రీ బి.ఎస్. అమర్ నాథ్, ఎస్‌యుసిఐ (సి) రాష్ట్ర కార్యదర్శి
మరియు జనసేన తదితర రాజకీయ పార్టీల రాష్ట్ర నాయకులు పాల్గొని నివాళులర్పిస్తారు.

సభాధ్యక్షులు : వి.శ్రీనివాసరావు, సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి

22
సెప్టెంబర్ 2024
ఆదివారం
ఉ॥10 గంటలకు

స్థలం
ఎంబి విజ్ఞాన కేంద్రం,
చుక్కపల్లి పిచ్చయ్య
ఆడిటోరియం,
విజయవాడ

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) - ఆంధ్రప్రదేశ్ కమిటీ

రూ. 157.85 కోట్ల బ్యాంకింగ్ సేవలు

● 2,740 ఖాతాల దరఖాస్తులు పరిష్కారం ● రూ.148.22 కోట్ల రీషెడ్యూల్ ● కొత్తగా రూ.9.62 కోట్ల రుణాల మంజూరు ● కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - విజయవాడ : ముంపు ప్రభావిత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని యుద్ధప్రాతిపదికన బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన చెప్పారు. మూడు రోజుల్లో 2,740 ఖాతాలకు సంబంధించి రూ.157.85 కోట్ల విలువైన బ్యాంకింగ్ సేవలు అందించినట్లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 1,900 రుణ ఖాతాలకు సంబంధించి రూ. 148.22 కోట్లకు రీషెడ్యూలింగ్ చేశామన్నారు. కొత్త రుణాల దరఖాస్తులను కూడా త్వరగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు కొత్తగా 840 ఖాతాలకు రూ.9.62 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో 310 ఖాతాలకు రూ.77.50 లక్షల మేర వినియోగ రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. శనివారం ఒక్కరోజే 450 ఖాతాలకు సంబంధించి రూ.28.96 కోట్ల మేర రుణాలను రీషెడ్యూలింగ్ చేయడంతోపాటు కొత్తగా 315 ఖాతాలకు రూ.1.83 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు వివరించారు. ఇందులో 190 ఖాతాలకు రూ.47 లక్షల మేర వినియోగ రుణాలు మంజూరు చేశామని తెలిపారు. బాధిత ప్రజలకు భరోసా కల్పించేందుకు ముందుకొచ్చిన బ్యాంకుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఈనెల 8వ తేదీ మొదలు క్యాన్సిలేషన్ రిక్వెస్టులు పోను అర్బన్ కంపెనీ యాప్‌లో ఎలక్ట్రీషియన్, ప్లంబర్, పెయింటర్, ఏసీ మెకానిక్ ఇలా వివిధ సేవలు పొందేందుకు నికరంగా 5,149 రిక్వెస్టులు నమోదయ్యాయని, వీటిలో 95.6 శాతం అంటే 4,922 రిక్వెస్టులను పరిష్కరించామని తెలిపారు.

గ్రావెల్‌తో తిరువూరు బైపాస్ రోడ్డు జాతీయ రహదారి నుండి తెలంగాణాకు వెళ్తున్న లారీ

అక్రమంగా గ్రావెల్ రవాణా

ప్రజాశక్తి - తిరువూరు : ఎ.కొండూరు మండలం గోపాలపురం సమీపంలోని గుట్ట వద్ద నుండి గ్రావెల్ లోడ్‌తో వస్తున్న లారీలు తిరువూరు పట్టణ ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఒకటి కాదు రెండు కాదు పదుల సంఖ్యలో పెద్దపెద్ద లారీలు గ్రావెలతో జాతీయ రహదారిపై రాత్రీ పగలు తేడా లేకుండా పరుగులు తీస్తున్నా సంబంధిత పోలీసులు కానీ, రెవెన్యూ అధికారులు కానీ పట్టించుకోకపోవడపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. మైనింగ్, రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా

(మిగతా 2లో)

వేద విద్య నిరుద్యోగుల భృతికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో వేదవిద్యలో ఉత్తీర్ణత పొంది నిరుద్యోగులుగా ఉన్నవారికి నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు పొందేందుకు ఆసక్తి గల నిరుద్యోగ వేద పండితుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా దేవాదాయ శాఖ అధికారి కె.సుపద్మాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. వేద విద్యలో క్రమాంతం ఆపై కోర్సులు అభ్యసించి ఉత్తీర్ణత పొందిన నిరుద్యోగులు దరఖాస్తుతో పాటు వేద విద్య సర్టిఫికెట్ల నఖలు, ఆధార్ నఖలు, ఎటువంటి ఉద్యోగం చేయటం లేదని స్వీయ వాంగ్మూల ధృవపత్రం జతచేసి జిల్లా దేవదాయ శాఖ అధికారి, దేవదాయ ధర్మదాయ శాఖ, విజయవాడ వారి కార్యాలయంలో ఈనెల26వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా సమర్పించాలని తెలిపారు. ఇతర వివరాలకు 0866-2572004 ల్యాండ్ లైన్ నెంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

విజయ డెయిరీ చైర్మన్ వ్యవహారంపై విచారణ కోరతా

గన్నవరం ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు

ప్రజాశక్తి - గన్నవరం : విజయ డెయిరీలో పెద్దఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, దానికి ప్రధాన కారకుడు చైర్మన్ చలసాని ఆంజనేయులేనని గన్నవరం ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం ఆయన విజయవాడ యార్లగడ్డ ఐకాన్‌లో మీడియాతో మాట్లాడుతూ చలసాని ఆంజనేయులు తన పదవిని కాపాడుకోవడం కోసం గత ఐదేళ్లు వైసిపితో వారితో అంటగారని విమర్శించారు. వందల కోట్లు రైతుల సొమ్ము దోచుకుతింటున్నారని ఆరోపించారు. తనపై తప్పుడు రాతలు రాయిస్తున్నారని, తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడి విజయ డెయిరీలో చలసాని వ్యవహారంపై ఎసిబి, విజిలెన్స్ విచారణ చేపట్టాలని కోరతానన్నారు. తనపై ఆరోపణలు చేసే వారు వాటిని నిరూపించాలన్నారు. గద్దె అనురాధ గన్నవరం ప్రాంతానికి వచ్చి వైసిపి సర్పంచ్‌ను కలిశారని, దీంతో టిడిపి కార్యకర్తలు ఇబ్బంది పడతారని పేర్కొన్నారు. ఆ తర్వాత సర్పంచ్ ఏ పార్టీయో తెలియక కలిశానని వివరణ ఇచ్చారని గుర్తుచేశారు.

వెంకన్న ప్రసాదాన్ని కల్తీ చేసిన వారిపై చర్యలు తప్పవు

మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీ, ఇతర కైంకర్యాల్లో ఉపయోగించిన నెయ్యిలో సైతం జగన్ రెడ్డి కక్కుర్తి పడడం కలిచివేసిందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రసాదం తయారీకి వాడే నెయ్యిలో పంది కొవ్వు, గొడ్డు కొవ్వులు కలిపి కల్తీ చేయడం అరాచకానికి పరాకాష్ట అన్నారు. తామేమీ చేయలేదని బుకాయించే జగన్... ల్యాబ్ రిపోర్టుల విషయంలో ఎందుకు నోరు మెదపడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడడం అత్యంత హేయమన్నారు. ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన వారిని ఉరి తీసినా తప్పు లేదని కోట్లాది మంది భావిస్తున్నారని అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత లడ్డూ ప్రసాదం రుచి మారిందని, బరువు తగ్గిందనే ఫిర్యాదులు అనేకం వచ్చినా ఎప్పుడూ పట్టించుకోలేదన్నారు.

దస్తావేజులు పోయినవి

ఎన్టీఆర్ (జిల్లా), పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్డు, డోర్ నెంబర్: 40-9-102 కి చెందిన కన్నా వెంకట రమణమ్మ, వైఫ్ ఆఫ్ ప్రసాద్ (లేటు),కు చెందిన ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు (డాక్యుమెంట్ నెంబర్: 3770(2009), ఫోటో స్టార్ట్ కొరకు వెళుతుండగా, నేతాజీ బ్రిడ్జి రోడ్ కృష్ణలంక సమీపంలో పోయినవి, ఎవరికైనా దొరికిన యెడల దగ్గరలోని పోలీస్ స్టేషన్లో అప్పగించగలరు. లేదా తన ఫోన్ నెంబర్: 7794933999కు తెలుపగలరు.

ఇట్లు
కన్నా వెంకటరమణమ్మ,
W/o: ప్రసాద్,
పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్,
విజయవాడ.

స్వచ్ఛభారత్ మిషన్‌పై సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ : స్వచ్ఛభారత్ మిషన్‌పై శనివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పాల్గొన్నారు. విఎంసి ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ వారు స్వచ్ఛ భారత్ మిషన్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో స్వచ్ఛ భారత్ మిషన్ జాయింట్ సెక్రెటరీ... మిలియన్ ప్లస్ నగరాలు, రాష్ట్ర రాజధానులు, తాగునీటి సరఫరా, సిహెచ్ ట్రీట్మెంట్, ఘన వ్యర్థాల నిర్వహణ తదితరాలకు బడ్జెట్లో చేయాల్సిన కేటాయింపుల గరించి వివరించారు. సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంటలను ఆధునీకరించటం, ప్రజలందరికీ నాణ్యమైన త్రాగునీటి సరఫరా అందించడం, ఘన వ్యర్థ పదార్థాల సేకరణ, నిర్వహణ మెరుగుపరచటం లాంటి విషయాలపై అధునాతన విధానాలను అనుసరించడం వాటిపై చర్చించారు. సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల ద్వారా శుద్ధి చేసి వచ్చిన నీటిని వ్యవసాయానికి ఉపయోగించటం, స్వచ్ఛ భారత్ మిషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా వారిని భాగస్వాములు చేస్తూ ఇటువంటి కార్యక్రమాలలో వారిని పాల్గొని చేసేలా చూడాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో విఎంసి అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నవళి, ఎస్ఈ (ప్రాజెక్ట్)రామ్మోహన్రావు, ఎస్ఈ (వర్క్స్) శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

సిపి పర్యటన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దసరా శరన్నవరాత్రి మహోత్సవాల ఏర్పాట్లను ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు శనివారం పరిశీలించారు. తూర్పు జోన్ డిసిపి గౌతమి షాలి, దుర్గగుడి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి రైల్వేస్టేషన్, బస్ స్టాండ్ పరిసరాలు, పద్మావతి ఘాట్, సీతమ్మ వారి స్నాన ఘాట్, భవాని, పున్నమి ఘాట్లను పరిశీలించారు. వినాయకుడి గుడి వద్ద నుండి దుర్గగుడి వరకు దర్శన నిమిత్తం వచ్చే వారికి ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లను, దర్శనం అనంతరం వెళ్లే మార్గాలను పరిశీలించారు. ఎక్కడా ఇబ్బందులు లేకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.

AMRITA SAI INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY (AUTONOMOUS)
NBA Tier-1 (Washington Accord) Accredited
Approved by AICTE, New Delhi
Permanently Affiliated to JNTU Kakinada, SBTET AP
Paritala, Kanchikacherla (MD), NTR (Dt.) Web: www.amritasai.org.in;
Toll Free 1800 1212 369, 9948230222, 9490797539

ACCREDITED BY NAAC with 'A' grade

EAPCET 2024 SPOT ADMISSIONS

There are few vacancies for Institutional Spot Admissions for the year 2024-25.

Candidates who have not taken admission so far and desirous for admission in B. Tech (ECE, EVT, ECA, CSE, CSD, CSM, CIC, CBA, EEE, MECH, CIVIL) have to attend the institutional spot admissions on 26/09/2024 i.e, Thursday in the college with all the original certificates. Seats will be allotted as per the norms of the Convener A.P-EAPCET-2024 (Admissions). Candidates admitted under spot admission are not eligible for Tuition Fee Reimbursement.

Sd/-
Date:20/09/2024 *Secretary & Correspondent*

మహారాజశ్రీ విజయవాడ 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టులో
ఓ.సి.నెం.1168/2022

బిట్వీన్:
జొన్నలగడ్డ రంగనాథ్ ... వాది
మరియు
కుంద మల్లేశ్వరి ... ప్రతివాది
టు,
కె. మల్లేశ్వరి, భర్త. కె. ప్రసాదరావు, డోర్ నెం.7-83, ప్లాట్ నెం.ఎఫ్-6, ధనేకుల రెసిడెన్సీ, వన్ సెంటర్, గొల్లపూడి, విజయవాడ రూరల్ - 521 225.

పై దావాలో ప్రతివాది అయిన మీరు శ్రీ కోర్టువారు పంపిన దావా సమన్లు తీసుకొనక అబద్ధపు సంగతులతో త్రిప్పి పంపుచున్నం దున, మీరు పై కోర్టు వారి ఎదుట హాజరు అగుటకుగాను ది.22-10-2024వ తేదీ వాయిదా వేసినారు. కనుక మీరు పై తేదీన పై కోర్టువారి ఎదుట ది.22-10-2024వ తేదీన ఉదయం గం.10.30 ని.లకు స్వయం గా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై అక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 22-10-2024
/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో ///
శిష్లా శివ శంకర ప్రసాద్, అడ్వకేట్
డోర్ నెం.30-13-17/1, 2వ ఫ్లోర్,
కాట్రగడ్డ రాజగోపాలరావు వీధి,
దుర్గా అగ్రహారం, విజయవాడ-2.
సెల్: 9849279760

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు లో, ఒంగోలు
M.V.O.P No: 166/2021

గండికోట శివ మరియు ఇంకొకరు ....పిటిషనర్స్
వర్సెస్
అనంత నాని మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్

To
(R2) మెండు వెంకటేశ్వరరావు,
తండ్రి: బాబూరావు నివాసం డోర్ నెం: 21-44-1,
రామాలయం స్ట్రీట్, యనమలకుదురు గ్రామం,
విజయవాడ, కృష్ణ జిల్లా. ప్రస్తుత నివాసం:
24-94/1, శివ ప్రసాద్ రోడ్,
యనమలకుదురు గ్రామం, విజయవాడ, కృష్ణ జిల్లా.

పై నెంబరు గల పిటీషన్‌లో మీరు రెండవ రెస్పాండెంట్ అయిఉన్నారు. మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నుంచి నోటీసులు పంపినను ముట్టని కారణం చేత శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. కావున పై పిటీషన్ లో మీకు ఏమైనా అక్షేపణలు మీరు స్వయంగా గానీ, లాయర్ ద్వారా కానీ తేది : 30-09-2024న ఉదయం 10.30 గంటలకు పై కోర్ట్ వారి ఎదుట హాజరు అయ్యి అక్షేపణలు తెలుపుకొన వలెను లేని యెడల మీ పరోక్షమందు పిటీషన్ ను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది 30-09-2024.
ఒంగోలు
తేది :22-09-2024 ఇట్లు
నక్కల పోతురాజు
పిటీషనర్స్ తరుపు న్యాయవాది
ఒంగోలు

అక్రమంగా గ్రావెల్ రవాణా

(మొదటి పేజీ తరువాయి)

విచ్చలవిడిగా అక్రమార్కులు ప్రైవేటు నిర్మాణాలు చేపడుతున్న కళ్యాణ మండపాలకు, వెంచర్లకు గ్రావెల్ తోలడమే కాకుండా సరిహద్దు తెలంగాణ ప్రాంతాల కూడా తరలిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదంతా అధికార పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి చేయిస్తున్నారని, ఆ గుట్ట నుండి ఆ ప్రజా ప్రతినిధి తప్ప ఇంకెవరూ గ్రావెల్ తరలించడానికి వీలేదని హుకుం జారీచేశారని ఎ.కొండూరు ప్రజలు అంటున్నారు. తుపానుకు ముందు కూడా ఆ ప్రజా ప్రతినిధి గ్రావెల్ తరలించి అమ్ముకున్నారని, ప్రస్తుతం భూమి డ్రైగా ఉండటంతో మంగళవారం నుండి తన అక్రమ వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. జిల్లా కలెక్టర్ గోపాలపురం సమీపంలోనే గుట్ట వద్ద నుండి తరలిస్తున్న అక్రమ గ్రావెల్ వ్యాపారాన్ని అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అనుమతులు ఇవ్వలేదు : ఆర్‌డిఒ

అక్రమ గ్రావెల్ రవాణాకు తాము ఎటువంటి అనుమతి ఇవ్వలేదని తిరువూరు ఆర్‌డిఒ మాధవి తెలిపారు. గ్రావెల్ అక్రమ రవాణాకు చర్యలు తీసుకుంటామన్నారు.

Vijayawada Municipal Corporation

విజయవాడ నగరపాలక సంస్థ
టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు

ఆర్ సి.యన్1-108499/2024 - E.No.62534 తేది .21-09-2024.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన గుప్తా సెంటర్, విద్యాధరపురం (కుమ్మరిపాలెం సెంటర్) నందలి VMC షాపింగ్ కాంప్లెక్స్ నందు గల 4 షాపులను టెండరు-కం-బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా లీజుకు కేటాయించుటకు టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

షాపుల షెడ్యూలు వివరములు

గుప్తా సెంటర్, విద్యాధరపురం (కుమ్మరిపాలెం సెంటర్) నందలి VMC షాపిగ్ కాంప్లెక్స్ : (4 షాపులు)

వ. నెం.	కేటగిరి	విస్తీర్ణము చ.అ.లలో (ఒక్కింటికి)	షాపు నెం.	ఆఫీసువారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ గుడ్ విల్ (ఒక్కింటికి) రూ.	ధరావత్తు (E.M.D) (ఒక్కింటికి) రూ.	నెలసరి అద్దె (ఒక్కింటికి) రూ.	షెడ్యూల్ ఖరీదు + GST ఒక్కింటికి రూ.	లీజు కాల పరిమితి
1	2	3	4	5	6	7		
1	జనరల్ వారికి - 5 షాపులు	200	1, 2, 3 & 4	3,52,000/-	88,000/-	7,600/-	3,000/- + 540 (GST) = 3,540/-	3 సం.లు

టెండరు షెడ్యూల్ జారీ చేయు కాల వ్యవధి: ది.22-09-2024 నుండి 07-10-2024 వరకు
(ఉ.11.000 .ల నుండి సా. 4.00 గం.ల వరకు)
టెండరు దాఖలు చేయు సమయము: ది.08-10-2024 ఉ. 11.00 గం.ల నుండి మ.2.00 గం.ల వరకు
బహిరంగ వేలము నిర్వహించు సమయము: ది.08-10-2024 సా. 4.00 గం.లకు
యితర వివరముల కొరకు సత్యనారాయణపురంలోని సర్కిల్-II కార్యాలయము ఆవరణలో గల ఎస్టేట్ సెక్షన్ నందు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.
గమనిక: టెండరు తేది, సమయము, ప్రదేశము మార్చుటకు, టెండరు ఆమోదించుటకు, తిరస్కరించుటకు కమీషనరు గారికి అధికారము కలదు.

ఎస్టేట్ ఆఫీసరు

గ్రామపంచాయతీ కార్యాలయం, జనార్ధనపురం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 04/2024 **తేది : 20-09-2024**

కృష్ణాజిల్లా, నందివాడ మండలం జనార్ధనపురం గ్రామ పంచాయతీలో ఈ క్రింది తెలియపరచిన విధముగా పనులకు సంఘముల రిజిస్టారు వారి కార్యాలయము విజయవాడ వద్ద రిజిష్టరు లోబడిన ఈ దిగువ పేర్కొన్న పనులను చేయుటకుగాను కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు 2024-2025 సంవత్సరమునకు ది.25-09-2024వ తేది బుధవారము ఉదయము 10:00 గంటల నుండి మధ్యాహ్నము 1:00గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయములో పంచాయతీ కార్యదర్శితో గాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబను. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 02:00 గంటలకు తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు నిర్ణీత ధరావతు చెల్లించవలెను. టెండరు షరతులు వగైరా ఆఫీసు పనిచేయు వేళయందు తెలుసుకోవచ్చును.

వ.నెం.	పనివివరములు	కాలము	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహించుటకు స్వీపర్లు కొరకు- 3	ది. 01-09-2024 నుండి ది.31-03-2025 వరకు	1000/-
2.	వీధి దీపముల రిపేరు నిమిత్తము ఎలక్ట్రిషియన్-1		
3.	నిచ్చెన మోసినందుకు- 1		
4.	ట్యాంక్ వాచర్-2		
	మొత్తము -07		

గమనిక: 1) టెండరు వేయు దారులు తప్పనిసరిగా లోకల్ వారు అయి ఉండవలెను.
2).నిధులను బట్టి కాంట్రాక్ట్ లేబరు వారి జీత భత్యములు చెల్లింపులు చేయగలరు.

(సం) శ్రీ జి శ్రీనివాసరావు ప్రత్యేకఅధికారి, గ్రామ పంచాయతి, జనార్ధనపురం
(ఐ సందీప్) పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతి, జనార్ధనపురం

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
ఆదివారం 22 సెప్టెంబర్ 2024

మార్చిలోగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మండలాల్లో విస్తృతంగా గృహాల లబ్ధిదారులతో అవగాహన సదస్సులు నిర్వహించి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో గృహ నిర్మాణం, ఇది మంచి ప్రభుత్వం, స్వర్ణాంధ్ర ఏ2047 అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణం,స్వర్ణాంధ్రప్రదేశ్ 2047, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలను సజావుగా నిర్వహించేందుకు జిల్లాలోని 25 మండలాలకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరైన ఇళ్లను వచ్చే సంవత్సరం మార్చి మాసాంతం లోగా ఎలాంటి పరిస్థితుల్లోనైనా పూర్తి కావాలన్నారు. లేకుంటే కేంద్రం నుండి నిధులు రాక ఇబ్బందులు పడతారని లబ్ధిదారులకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఇప్పటికే ఇల్లు మంజూరైన వారికి మరలా కొత్తగా మంజూరులు ఏమీ ఉండవని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. పి ఎం ఏ వై -2 కింద కూడా ప్రస్తుతం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని మాత్రమే కేంద్ర ప్రభుత్వం అందిస్తామని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని పెంపుదల ఏమాత్రం లేదని తెలియచెప్పాలన్నారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ మన ఇల్లు మన గౌరవం పేరుతో మండల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు సమన్వయంతో ఈనెల 22వ తేదీన గృహ నిర్మాణాల లబ్ధిదారులతో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక శాఖ రూపొందించిన స్వర్ణాంధ్ర ఏ 2047 గోడపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కాన్ఫరెన్స్ నుండి వీడియో జిల్లా గృహ నిర్మాణ అధికారి సూర్యనారాయణ, సర్వ శిక్ష ఏపీసి శ్రీరాముల నాయక్, ఏపిఎంఐపి విజయలక్ష్మి, సిపిఓ గణేష్ తదితర జిల్లా అధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

గన్నవరం పోలీసుల హెచ్చరిక

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పరిసర ప్రాంతాల్లో చైన్ స్నాచర్లు తిరుగుతున్నారని, మహిళలు జాగ్రత్తగా ఉండాలని గన్నవరం సీఐ బి.వి శివప్రసాద్ హెచ్చరించారు. శనివారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ యువకులు పల్సర్ బైక్‌లపై తిరుగుతూ ఒంటరిగా ఉన్న మహిళలపై దాడి చేసి మెడలో ఉన్న బంగారపు గొలుసులు లాక్కొని పరారవుతున్నారని తెలిపారు. అందువల్ల మహిళలు ఒంటరిగా వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎవరైనా యువకులు బైకుల మీద అనుమానాస్పదంగా తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గన్నవరం పట్టణంలోని శ్రీనగర్ కాలనీ, రాయ నగర్, పాత గన్నవరం, బుద్దవరం రోడ్డు ఏరి యాల్లో చైన్ స్నాచర్లు తిరిగే పరిస్థితి ఉందన్నారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. గ్రామాల్లో పోలీసు సిబ్బంది నిరంతరం తిరుగుతున్నారని, వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-ఉంగుటూరు : స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌పై అవగాహన ర్యాలీని తేలప్రోలు ఉషా రామ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు నిర్వహించారు. తేలప్రోలు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి వ్యర్థాలపై అవగాహన కల్పించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి కె ఎస్ వి ప్రసాద్ అన్నారు. తేలప్రోలు పంచాయతీ కార్యదర్శి క్రపాకుమార్, వి హరి గోపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫర్ డాక్టర్ వి శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు : వరద ముంపుకు వల్ల నిరాశ్రయులై అనేక అవస్థలు పడుతున్న వారిని ఆదుకోవాలని సదుద్దేశంతో న్యూ అపోస్టలిక్ చర్చ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో 250 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మండలంలోని ఎలుకపాడు, చికినాల, వెల్దిపాడు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అపోస్టల్ ప్రభాకర్ బీర్షి, సంగూలగి విజయకుమార్, జిల్లా రెక్టార్ రెవ చిలకంటి వరప్రసాద్, పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం నిర్వహణపై సమావేశం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మధ్యాహ్నం భోజన పథకం, టాయిలెట్ల నిర్వహణపై అవగాహన కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఎంఈఓ జీ. వెంకటేశ్వరావు, ఎంఈఓ 2 బి.సురేష్ ల ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ కమిటీ ఛైర్మన్ లకు, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సైతం ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించి ఐ ఎం ఎం ఎస్ యాప్ లో ఈ పథకాల నిర్వహణ ఎలా ఉన్నది అప్లోడ్ చేయాలనే అంశంపై అవగాహన కల్పించారు.

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండల వెలుగు కార్యాలయంలో శనివారం పౌష్టికాహార మహోత్సవంలో అంగన్వాడి గూడూరు సెక్టార్ పరిధిలోని గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ గౌరి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోపి నాగబాబు, మండల తహసీల్దార్ రాజ్యలక్ష్మి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్వి బేగ్, అంగన్వాడి సూపర్వైజర్ ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం చినకరగ్రహారం గ్రామంలో జనసేన కార్యకర్త కు చెందిన ఇల్లు ఇటీవల షార్ట్ సర్క్యూట్‌తో అగ్నికి ఆహుతి కావడంతో సర్వస్వం కోల్పోయారు. శనివారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ తరఫున కన్వీనర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రి, చీరలు కూరగాయలు, 2,000 రూపాయలు నగదును మచిలీపట్నంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఆరు నెలల క్రితం అనారోగ్యంతో చనిపోయిన పాండురంగారావు ఇల్లు పూర్తిగా షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోవడంతో భార్య వనజ ఇద్దరు పిల్లలు అనాథలు అయ్యారు. తెలుగుదేశం పార్టీ రూరల్ నాయకులు తలారి సోమశేఖర్ ద్వారా విషయం తెలుసుకున్న లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ శనివారం సహాయ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నకరహారం జనసేన పార్టీ ఇంచార్జ్ బి .పవన్ తెలుగుదేశం పార్టీ గ్రామ ఇంచార్జ్ పంచకర్ల శివాజీ గణేష్, జనసేన నాయకులు అనుమకొండ శ్రీకాంత్ పాల్గొన్నారు.

రాముడుపాలెం వీఆర్ఓ మృతి

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక మండల పరిధిలోని నడకుదురు పంచాయతీ శివారు రాముడుపాలెం గ్రామానికి చెందిన వీఆర్వో మేడిపల్లి రమేష్ మృతిచెందారు. వీఆర్ఏ గా పనిచేసి వీఆర్వోగా పదోన్నతి పొందిన రమేష్ మచిలీపట్నం మండలంలో పని చేస్తున్నారు. ఇటీవల రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందారు.

14 మందిపై బైండోవర్

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ మండలంలోని బొమ్ములూరు గ్రామంలో చట్ట విరుద్ధంగా నేల టపాసులు తయారు చేసేందుకు సిద్ధపడుతున్న 14 మందిని అరెస్టు చేసినట్లు రూరల్ ఎస్ఐ చంటిబాబు తెలిపారు. వీరిని మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు హాజర పర్చగా బైండవర్ నమోదు చేసినట్లు తెలిపారు.

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఇటీవల ప్రమాదవశాత్తు బుడమేరు వరదలో కొట్టుకుపోయి మరణించిన బందరు మండలం హుస్సేన్ పాలెం గ్రామానికి చెందిన మృతుడు కలిదిండి ఫణి కృష్ణ కుటుంబానికి వరదసాయంగా రూ. 5 లక్షల చెక్కును శనివారం రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మృతుని ఇంటి వద్ద అతని భార్య జ్యోతికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని వారిలో ఆత్మస్థైర్యం నింపారు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు కాగా, పిల్లల చదువులకు ఏ సహాయం కావాలన్నా ప్రభుత్వ పరంగా అందిస్తామని హామీ ఇచ్చారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ బాబా ప్రసాద్, స్థానిక నాయకులు కుంచే దుర్గాప్రసాద్, తాసిల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిసి రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి-పెదపారుపూడి : పెదపారుపూడి గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభోత్సవంలో పామర్రు ఎంఎల్ఏ వర్ల కుమార్ రాజా, పామర్రు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చప్పిడి సమీరా కిషోర్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చల్సాని రమేష్ చౌదరి (చంటి) మండల ప్రధాన కార్యదర్శి మసి ముక్కురాంబాబు, నత్తా వాణి కూచిపూడి సుబ్బయ్య చెరుకూరి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఎరకయ్య మృతికి సంతాపం



ఎరకయ్య (ఫైల్)

ప్రజాశక్తి-విజయవాడ : సిపిఎం సభ్యులు, విజయవాడ ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సీనియర్ నాయకులు పి. ఎరకయ్య (80) అనారోగ్యంతో ఆంధ్ర హాస్పిటల్‌లో వైద్యం పొందుతూ శనివారం మృతి చెందారు. ఇతనికి భార్య, కుమార్తె ఉన్నారు. వన్‌టౌన్‌లోని పాత రాజరాజేశ్వరీపేటలో నివాస ముంటున్న ఎరకయ్య నారకొట్లు వద్ద ముఠా పని చేసేవాడు. తీవ్ర అనారోగ్యంతో వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈయన మృతి పట్ల సిపిఎం, సిఐటియు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు సంతాపం తెలిపారు. ఎరకయ్య మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, ఎన్‌టిఆర్‌జిల్లా కార్యదర్శి డివికృష్ణ, పశ్చిమ సిటీ కార్యదర్శి, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు, ముఠా వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఎం సీతారాములు, సిఐటియు పశ్చిమ సిటీ అధ్యక్షులు ఐవి నారాయణ, పార్టీ మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మీ, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె దుర్గారావు సంతాపం తెలిపారు. ఎరకయ్య మృతదేహంపై పూల మాల వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎ వెంకటేశ్వరరావు, ఎన్ఎస్‌హెచ్ శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాద్ తదితరులు ఉన్నారు.

వృద్ధాశ్రమానికి గ్రైండర్ వితరణ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో ఘంటసాలపాలెం వాస్తవ్యులు అరవపల్లి యువ వెంకట సాయి పుట్టిన రోజు సందర్భంగా వారి తల్లి దండ్రులు రాజేష్, రమ్య దంపతులు స్థానిక పార్వతమ్మ తోటలోని ఆదరణ వృద్ధాశ్రమానికి టేబుల్ టాప్ గ్రైండర్‌ను శనివారం అందించారు. ఆశ్రమ నిర్వాహకులు జంజనం రామ్మోహన్‌రావుకు అందించారు.

స్వేచ్ఛకు విఘాతం కలిగించే కొత్త క్రిమినల్ చట్టాలను తిప్పికొట్టాలి : సుంకర

ప్రజాశక్తి-గన్నవరం : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ చట్టాల్లో కొత్తదనం లేదని, స్వేచ్ఛకు విఘాతం కలిగించే ఆ చట్టాలను తిప్పి కొట్టాలని ఆలిండియా లాయర్స్ యూని యన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక అట్లూరి శ్రీమన్నారాయణ మీటింగ్ హాలులో ఐలా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలు - ప్రజల హక్కులు" పై జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గత క్రిమినల్ చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కొత్తగా మూడు చట్టాలు తీసుకువచ్చిందని, ఈ కొత్త చట్టాలను ఒకసారి కూలంకషంగా పరిశీలిస్తే.. వీటిలో కొత్తదనం ఏమీ లేదని, నాటి వలస పాలకుల బానిస మనస్తత్వానికి తోడు మరిన్ని దారుణమైన, ప్రజలకు వ్యతిరేకమైన అంశాలు ఉన్నాయని బోధపడుతుందని చెప్పారు. ఈ సెమినార్ లో ఐలా కార్యదర్శి సంపర శ్రీనివాస రావు, నాయకులు సుధాకర్, రాజరత్నం, సుబ్రమణ్యం, అనుమోలు వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. వేము కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

వరద బాధిత రైతుల్ని ఆదుకోవాలి

తహశీల్దార్ కార్యాలయంలో కౌలురైతు, రైతు సంఘాల వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఇటీవల వచ్చిన వర్షాలు, వరదలకు పాలేరు పరివాహక గ్రామాల్లో నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని కోరుతూ ఎపి రైతు, కౌలురైతు సంఘాల నాయకులు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ లావణ్యకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ పాలేరు పరివాహక ప్రాంతంలో సాగుభూమి ఎక్కువగా కోతకు గురై రైతులకు ఎంతో నష్టాన్ని మిగిల్చిందన్నారు. మూడు పంపింగ్ స్కీములు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. తక్షణమే ఈ స్కీములకు మరమ్మతులు చేయాలన్నారు. ఈ పరివాహక ప్రాంతంలోని సుమారు 500 వరకు మోటర్లు వరదల్లో కొట్టుకొని పోయాయని, పైప్‌లైన్లు కూడా ధ్వంసం అయ్యాయని ఒక్కొక్క రైతుకు వీటి ద్వారా లక్ష రూపాయలు వరకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వమే ఉచితంగా మోటార్లు, పైప్ లైన్లు రైతులకు ఇవ్వాలని కోరారు. కోతకు గురైన భూమిని ప్రభుత్వం మరమ్మతులు చేయించి సారవంతమైన భూమిగా తయారు చేసి రైతులకు అప్పజెప్పాలన్నారు. దెబ్బతిన్న పొలాలకు వెళ్లే అంతర్గత రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని, త్వరితగతిన మోటార్లకు కరెంట్ సరఫరా చేయాలని, దెబ్బతిన్న పంటలకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి దంతాల వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కోట కృష్ణ, సిఐటియు నాయకులు రావెళ్ల శేషు పాల్గొన్నారు.

గర్భిణి ప్రాణాలు కాపాడిన కామినేని ఆసుపత్రి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నగరంలోని కామినేని ఆసుపత్రి నందు గర్భిణికి అత్యాధునిక చికిత్స అందించి ప్రాణాలు కాపాడినట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శాంతి ప్రియ తెలిపారు. ఆసుపత్రిలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. 35 వారాల గర్భంతో పాటు అనేక సమస్యలతో బాధపడుతున్న గర్భిణికి శస్త్రచికిత్స విజయవంతం చేసి ప్రాణాలు రక్షించినట్లు తెలిపారు. సరైన సమయంలో వైద్య సాయం అందిస్తూ, నిపుణుల పర్యవేక్షణలో ఉంచితేనే ఇలాంటి క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతం చేయొచ్చని కామినేని ఆసుపత్రి వైద్యురాలు, డాక్టర్ శాంతిప్రియ (గైనకాలజిస్ట్) మరియు ఐసీయూ డాక్టర్లు పేర్కొన్నారు. ఇలాంటి అనేక క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగుల ప్రాణాలను కామినేని ఆసుపత్రి రక్షించిందని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చేరిన తమ కూతురు ప్రాణాలు రక్షించి, డబ్బులు లేకపోయినా ఉచితంగా వైద్యసాయం చేసి డాక్టర్లు గొప్ప మనసు చాటుకున్నారని తండ్రి పేర్కొన్నారు.

ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలి

ప్రజాశక్తి-మైలవరం: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇళ్ల రవి అన్నారు. భారత ప్రభుత్వ యువజన సర్వీసులు క్రీడలు శాఖ వారి ఆదేశాల మేరకు స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ సంయుక్తంగా శనివారం మైలవరంలో స్వచ్ఛత సేవ అనే నినాదంతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఎలాంటి వ్యాధులు దరిచేరవని కాబట్టి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పని కుమార్, యూత్ రెడ్ క్రాస్ మేనేజర్ మన్నె స్వామి, వైస్ ప్రిన్సిపాల్ పి రంగారావు పాల్గొన్నారు.

కోతకు గురైన ఆర్అండ్‌బి రోడ్డు

ప్రజాశక్తి-వత్సవాయి: ఇటీవల కురిసిన వర్షాలకు తుఫాన్ ప్రభావంతో వరదలు ఎక్కువగా రావడంతో చిల్లకల్లు వైరా రహదారిపై ఆర్అండ్‌బి రహదారి కిలోమీటర్ పొడవునా కోతకు గురైంది. లింగాల బ్రిడ్జి దాటిన తర్వాత లింగాల వైపు నుంచి వస్తుండగా సప్త వాగు దగ్గర ప్రమాదాలకు మారింది. వాగు దగ్గర నుంచి స్తంభాల కంపెనీ వరకు రహదారిపై నీళ్లు పోరాటంతో ఒకపక్క రోడ్డు కోతికి గురైపోయింది తారు రోడ్డుకి గజం దూరం వరకు మట్టి ఉండేది. ఇప్పుడు పూర్తిగా మట్టి కొట్టుకుపోయి తా రోడ్ అంచు వరకు కూడా కోతకు గురవడంతో. వాహనాలు దరికి రావాలంటే భయ్యా ఆందోళన గురవుతున్నారు తారు రోడ్డు కింద కూడా రెండు అడుగుల మేర కోతకు గురైంది కానీ తారు రోడ్డు ఎప్పుడు కుంగిపోతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదాలు చోటు చేసుకోక ముందే తారు రోడ్డ వెంబడి మట్టి తోలించాలని ప్రజలు కోరుతున్నారు. తారు రోడ్డు ప్రక్కన ఉన్న మట్టిని జెసిబిలు సహాయంతో పోయించివచ్చని కొందరు అంటున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి ప్రమాదాల జరగకముందే రహదారిని బాగు చేయాలని కోరుతున్నారు.

అంగన్‌వాడీ వర్కర్లను మినహాయించాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: అంగన్వాడీ వర్కర్స్‌కు కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 13 మందికి బిఎల్ఓ డ్యూటీలు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కొండపల్లి మున్సిపల్ ఆఫీస్ వద్ద ఆర్ఐకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం, కొండపల్లి బిఎల్ఓ డ్యూటీ పడిన అంగన్వాడీలు బుల్లిమ, కుమారి, జమలమ్మ, విజయలక్ష్మి, పద్మ, సబిత, నిర్మల కుమారి, కృష్ణకుమారి, హేమలత, సత్య శ్రీ, అపర్ణ పాల్గొన్నారు.

హిందీ భాషపై పట్టు అవసరం

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులు హిందీ భాషపై పట్టు సాధించాలని దక్షిణ భారత హిందీ ప్రచార సభ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పేరిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో హిందీ దివాస్ సప్తాహ్ ముగింపు సందర్భంగా హిందీ అవశ్యకతపై సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్ శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ పేరిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజలను అనుసంధానం చేయటంలో హిందీ భాషా గొప్ప సాధనంగా పని చేస్తుందన్నారు. సుమారు వెయ్యి సంవత్సరాలుగా హిందీ భాష మరింత వేగంగా ముందుకు దూసుకుపోతుందన్నారు. కృత్రిమ మేథోరంగంలోనూ హిందీ భాష వినియోగం పెరగటం శుభపరిణామమన్నారు. భాషపై పట్టు సాధించటం ద్వారా దేశంలో ఏ ప్రాంతంలోనైనా చక్కని విజయాలను సాధించవచ్చన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి మాట్లాడుతూ హిందీ భాషా విశిష్టతను గురించి ప్రతి ఏటా హిందీ దివాస్ వారోత్సవాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. అదే క్రమంలో తమ కళాశాల హిందీ విభాగం సైతం చక్కని కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమాన్ని విభాగాధిపతి జే జానకి, అధ్యాపకులు కే రేణుక, డాక్టర్ కే. కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

పవన్‌కల్యాణ్‌ను కలిసిన ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మంగళగిరి జనసేన కార్యాలయంలో శనివారం జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ని మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, సామినేని రవిచంద్, యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 26 మధ్యాహ్నం మూడు గంటలకు మంగళగిరిలోని సి.కె కన్వెన్షన్‌లో పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.

సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేట స్థానిక గ్రామపంచాయతీ ఆఫీస్ రోడ్ లోని అంగన్వాడీ కేంద్రం లో పౌష్టిక ఆహార మహోత్సవాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ షేక్ బాజీ పాల్గొన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు.
జగ్గయ్యపేట: పట్టణంలో నకాసి బజార్ లో గల కనకదుర్గమ్మ అమ్మవారి టెంపుల్ వద్ద ఐ.సి.డి.ఎస్ సిడిపిఒ లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో గర్భిణిలకు సామూహిక సీమంతాల కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) పాల్గొని గర్భిణీలకు అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిల్లకల్లు సిడిపిఒ లక్ష్మీభార్గవి, ఎసిడిపిఒ నాగమణి, కౌన్సిలర్స్ కర్ల శాంతకుమారి, సుందరమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ బీబీ జాన్, శారద, సువర్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరం : సిఐ

ప్రజాశక్తి-నందిగామ: శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో స్పోర్ట్స్ డే సందర్భంగా స్పోర్ట్స్ డే వేడుకలు నందిగామ సిఐ నాయుడు ప్రారంభించారు. ప్రిన్సిపల్ రమేష్ పవారి, ఆర్ ఐ వినోద్, ఏజిఎం మురళీకృష్ణ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డే వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ వై వి ఎల్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే విద్యార్థులు స్పోర్ట్స్ బాగా ఆడాలని కోరారు. స్పోర్ట్స్ కేటగిరిలో కూడా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని స్పోర్ట్స్ ఆడటం వల్ల మానసికంగా ఉత్తేజంగా ఉంటారని తెలిపారు. శారీరకంగా దఢంగా ఉంటారని, చదువుతోపాటు స్పోర్ట్స్ పై కూడా విద్యార్థులు ధ్యాస పెట్టాలని కోరారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కూడా స్పోర్ట్స్ ఆడేలా ప్రోత్సహించాలని సిఐ అన్నారు.

ఆపదలో ఉన్న వారికి సాయం చేయాలి

ప్రజాశక్తి-మైలవరం: ఆపదలో ఉన్న వారికి ప్రతి ఒక్కరు మానవతా దక్పథంతో సహాయం చేయాలని వివేకానంద పాఠశాల ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు, కరస్పాండెంట్ పి.రాజారెడ్డి అన్నారు. వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్‌కు పదవ తరగతి చదువుతున్న విద్యార్థి షేక్ అమీనా బీబి అత్యధికంగా రూ. 59,241 సేకరించి శనివారం పాఠశాల యాజమాన్యానికి అందజేసింది. ఈ సందర్భంగా పాఠశాల తరఫున అమీనాబీబీ ని అభినందించారు.

దుప్పట్లు, చాపలు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి జంగాల కాలనీలో నివసిస్తున్న బుడగ జంగాల కడు పేద ప్రజలు ఇటీవల వచ్చిన వరదలు, భారీ వర్షాలు, తుఫాన్ కారణంగా చలికి బాగా ఇబ్బంది పడుతున్నారని తెలిసికొని జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఒగురుంటి వెంకటేశ్వర్లు(ఓ వి ఆర్) హైమావతి ల కుమార్తె ఒగురుంటి నాగిని (ఎన్నారై) పుట్టిన రోజు సందర్భంగా శనివారం దుప్పట్లు, చాపలు 30 కుటుంబాలకు అందజేశారు. అనంతరం జంగాల కాలనీ ప్రజలు దాతలకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సి.హెచ్. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు టీ ప్రసాద్ బాబు, చిన్నం ప్రసాద్, జంగాల కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

బుజ్జి బాబయ్య వర్ధంతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సిపిఎంను బలోపేతం చేసిన మోరే బుజ్జి బాబయ్య 48వ వర్ధంతిని శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థూపాల వద్ద గల సిపిఎం జెండాను సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు ఆవిష్కరించారు. అనంతరం మోరే బుజ్జి బాబయ్య, మోరే బక్కమ్మ, గొట్టేముక్కల సైదారెడ్డి స్థూపాలకు సీనియర్ నాయకులు పుట్టం పుల్లారావు, షేక్ మాబుసుభాని, దంతాల వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాకనబోయిన లింగారావు, దంతాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి యువత బుజ్జి బాబయ్యను ఆదర్శంగా తీసుకోవాలని, ఆనాడు బుజ్జి బాబయ్య పేదల పక్షపాతిగా ఉంటూ ఎన్నో ఉద్యమాలు చేశారని, ఆయన పార్టీకి ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ, మండల కార్యదర్శి సోమోజు నాగమణి, నాయకులు కోట కృష్ణ, షేక్ బడేమియా, షేక్ గౌస్‌మియా, కోట రవికుమార్, కె సుబ్బారావు, సిహెచ్.పాపయ్య పాల్గొన్నారు.

తల్లి చేతిలో కుమారుడు మృతి

ప్రజాశక్తి-గంపలగూడెం: టౌన్ పరిధిలో ఉన్న ఎస్సీ-బీసీ కాలనీ లో తల్లి చేతిలో దెబ్బలుతున్న కుమారుడు మతి చెందినట్లు గంపలగూడెం ఎస్సై ఎస్ శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 18వ తేదీ రాత్రి కాలనీకి చెందిన నాగేళ్ల వెంకటేశ్వర్లు (39) మద్యానికి బానిసై నిత్యం తల్లిని వివిధ రకాలుగా వేధిస్తుండటంతో ఈ గొడవ జరిగింది. కొడుకు చేస్తున్న వికృతి చేష్టలను తట్టుకోలేక రోకటిబండతో తలపై మోదింది. అంతేకాదు ముందుకు నెట్టడంతో అక్కడే ఉన్న బండరాయి మీద పడి అధిక రక్తస్రావం అయింది. బాధితున్ని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, 20వ తేదీ ఉదయం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు చెప్పారు. మతుని భార్య ఆరు సంవత్సరాల నాడే అనారోగ్యంతో మతిచెందగా, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఎస్సై శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిన్న వరదలు...నేడు బీటలు

- నీరులేక ఎండుతున్న పంటలు
- బీటలు వారుతోన్న పొలాలు
- కాలువలకు నీరు విడుదల చేయాలని రైతులుం వేడుకోలు



వీరవల్లిలో నీరులేక నెర్రలు కొట్టిన పొలం

ప్రజాశక్తి-గన్నవరం : మొన్నటి వరకు వరదతో పంటపోగా మిగిలిన దానిని కాపాడుకునేడుకు నానా తంటాలు పడుతున్నారు. ఎండలకు తోడు సాగునీటి కొరత రావడంతో పొలాలు నెర్రలు కొడుతున్నాయి. కాలువలు కట్టి వేయడంతో నీటి కొరత వెంటాడుతోంది. కళ్ల ముందే వరి పంట నీరు లేక బీటలుగా మారిపోవడంతో రైతు కంట కన్నీరు కారుతోంది. వేల రూపాయలు పెట్టుబడి చేతికి వస్తుందని నమ్మకం లేకుండా పోతుంది. సాగునీటి కోసం 2 వేల రూపాయలు ఖర్చు చేయాల్సి రావడంతో కౌలు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. గన్నవరం నియోజకవర్గంలో నెలకొన్న దుస్థితి. వారం రోజులుగా ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండడంతో పొలాల్లో సాగునీటి కొరత ఏర్పడింది. కాలవల్లో నీరు రాకపోవడంతో నీటి కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. ఒక ఎకరాకు సాగునీరు పెట్టేందుకు ఐదు వేల నుంచి 6 వేల ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. ఇలాగైతే అప్పుల తిప్పలు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో సగం మెట్ట ప్రాంతంగాను మరో సగం డెల్టా ప్రాంతంగాను ఉంది. ఈ ఏడాది తగినంత వర్షాలు లేకపోవడంతో పాటు కాలవలలో నీరు విడుదల చేయలేదు. దీంతో వరికి నీరు అందక ఎండిపోతున్నాయి. గన్నవరం మండలంలో ఏడాది 16 వేల ఎకరాల్లో వరి సాగు అయింది. ఉంగుటూరు మండలంలో 17 వేలు, బాపులపాడు మండలంలో 16 వేల ఎకరాల్లో వరి సాగయింది. వరదల వల్ల సగం దెబ్బతింది. మిగిలిన దానిని కాపాడుకోవడం కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. రైతులు పెట్టుబడులు భరించలేక ఈసారి ఎక్కువ భాగంలో వరి వెదజల్లే విధానం పాటించారు. ఏలూరు కాలువకు పూర్తిస్థాయిలో నీరు విడుదల చేసే పరిస్థితి లేదు. దీంతో శివారు పొలాలకు నీరు లేక బెట్ట కొట్టి పంట చేతికి వస్తుందనే పరిస్థితి లేదు. ఇక మెట్ట గ్రామాల్లో పరిస్థితి దయనీయంగా ఉంది. ఎకరానికి 15 వేల నుంచి 16 వేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టారు. పంట చేతికి వస్తేనే రైతులు బ్రతికే పరిస్థితి ఉంది. పోలవరం కాల్వ ప్రక్కనే ఉన్న జలాలు వాడుకోవటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. వీరవనేని గూడెం, బిబి గూడెం, గొల్లనపల్లి, గోపవరపు గూడెం, చిక్కవరం, సావర గూడెం,వీరపల్లి, ఆత్కూర్, కేసరపల్లి, సావారిగూడెం, బుద్ధవరం, బూతిమి ల్లిపాడు, బాపులపాడు మండలంలోని పలు గ్రామాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఏలూరు కాల్వకు పూర్తిస్థాయిలో నీటి విడుదల చేస్తేనే పంటను బ్రతికే పరిస్థితి ఉందని రైతులు చెబుతున్నారు. అదేవిధంగా పట్టిసీమకు నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు.

నీటి కొరతతో ఎండుతున్న పంటలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : నీరులేక భూములు నెరలు కొట్టి ఎండుతున్నాయి. పంట భూములకు నీరు రావాలంటే ఏలూరు కాలువ కట్టకు పడిన గండ్లు పూడ్చడానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరదలు తగ్గి పది రోజులు గడుస్తున్నా ఇప్పటికీ కాలువ కట్టకు మరమ్మతులు చేయకుండా తాత్సారం చేయడం వల్ల పంటకు తీరని నష్టం జరుగుతోందని రైతులు అంటున్నారు. చేలలో నీరు లేకపోవడం వల్ల ఎలుకలు స్వైర్యవిహారం చేస్తున్నాయని బాధపడుతున్నారు. ఈ సమయంలో వరి పంటకు పుష్కలంగా నీరు అందించాలని నీరు అందకపోతే దిగుబడులు గణనీయంగా తగ్గిపోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా అగ్గి తెగులు, దోమల ఉద్రిక్తత లాంటి వివిధ రకాల తెగుళ్ళ సోకే అవకాశం ఉంటుందని, దాని నివారణకు మరింతగా అదనపు పెట్టుబడి పెరుగుతుందని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సిపిఎం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో వరదల కారణంగా 7 వేల ఎకరాల పైగా వరి పంట పూర్తి పాలయిందన్నారు. మండలంలోని తేలప్రోలు, పెద్దావుటపల్లి, ఆత్కూరు, పొట్టి పాడు, పొనుకుమాడు తదితర గ్రామాల్లో 15 వేల ఎకరాల్లో వరి పంటకు పుష్కలంగా నీరు అందించాలని అన్నారు.

దామోదరయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కానూరి దామోదరయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గ్రామీణ ప్రాంతంలో విద్యార్థు లకు విద్యను అందించాలనే గొప్ప ఉద్దేశంతో పాఠశాలను ఏర్పాటుచేసిన కానూరు దామోదరయ్య అభినందనీయులని ఇన్చార్జి తాసిల్దార్ కనకదుర్గ అన్నారు. మండలంలోని కవుతరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శనివారం పాఠశాల వ్యవస్థాపకులు కానూరి దామోద రయ్య 70వ వర్ధంతి, డోనర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి 2024 లో ఇతర తరగతుల లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. డోనర్స్ పాఠశాలకు అందించిన నగదును దాని ద్వారా వచ్చే వడ్డీ నగదును ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా విజేతలైన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. అలాగే క్రీడా పోటీలు, సంస్కృతిక కార్యక్రమాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కానూరి మురళీ దామోదర్ సౌజన్యంతో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 జగన్మోహన్ రావు, ఎంఈఓ 2 గోపాల రావు, గ్రామం పెద్దలు వల్లభనేని బాబురావు, విద్యా కమిటీ ఛైర్మన్ కంచర్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సంచార ప్రదర్శన

ప్రజాశక్తి-చల్లపల్లి : గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్, మినిస్టర్ ఆఫ్ కల్చర్ సంయుక్త ఆధ్వర్యంలో జనవిజ్ఞాన వేదిక పర్యవేక్షణలో నిర్వహిస్తున్న సంచార ప్రదర్శన శనివారం కూడా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ ప్రదర్శనను తిలకించిన మండల విద్యాశాఖాధికారి 2 పరిసే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రదర్శన విద్యార్థు లలో విజ్ఞానాన్ని పెంచటంతో పాటు, సైన్స్ పై విద్యార్థులకు ఆసక్తి కలుగుతుందని అన్నారు. కెమిస్ట్రీ ఉపాధ్యాయులు ఏ .దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో ప్రబలు తున్న మూఢనమ్మకాలు నుండి బయటపడాలంటే సైన్స్ ప్రగతి సాధించాలని విద్యార్థులకు సూచించారు. జన్యు ఆరోగ్య సంధానం సంచార విజ్ఞాన ప్రదర్శన బాగుందని దీని ద్వారా మన తల్లిదండ్రుల నుండి వచ్చే లక్షణాలు డిఎన్ఏ ,జీన్స్ పరంగా వచ్చే జెనెటిక్ వ్యాధులను, నివారణపై అవగాహన కలుగుతుందన వివరించారు. జెవివిసంచార ప్రదర్శన టీం లీడర్ బి .నరేంద్ర మాట్లాడుతూ వంశపారం పర్యంగా వచ్చే వ్యాధుల పట్ల విద్యార్థులకు అర్థమయ్యేలా ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జె వి వి ప్రతినిధులు యద్దనపూడి మధు, మహమ్మద్ కరీముల్లా టెక్నీషియన్ విష్ణు, మంజుందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రమాదేవి, ఉపాధ్యా యురాలు కే .వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు

బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గా ఎన్. చిన నరసింహులు శనివారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం జరుగుతున్న బదిలీలో భాగంగా నరసరావుపేటలో విధులు నిర్వహిస్తున్న నరసింహులు కృష్ణా జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు చేపట్టిన నరసింహులు తొలుత జిల్లా కలెక్టర్ డికె బాలాజీని ఆయన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలసి అనంతరం పసు సంవర్ధక శాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

నిరసనలో పాల్గొన్న వైద్యులు

రెండో రోజుకు వైద్యుల దీక్షలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిఓ 85ని రద్దు చేసి వైద్యుల భవిష్యత్తుకి భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్స్ అసోసియేషన్ కృష్ణా జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్షలు శనివారం రెండో రోజు కొనసాగాయి. నల్ల రిబ్బన్లు నోటికి కట్టుకుని శాంతి యుతంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డా. శివ రామ కృష్ణ మాట్లాడుతూ, తమకు జి ఓ 85 అన్యాయం జరుగుతుందని, ఆ జిఓ ప్రకారం పీజీ ఇన్ సర్వీస్ కోటా పర్సంటేజ్ సగానికి పైగా తగ్గించారని, ఆ జిఓ ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్షల్లో వైద్యులు అరుణ్ కుమార్,దీప్తి, చరణ్, అల్తాఫ్, జిల్లాలోని పలువురు వైద్యులు పాల్గొన్నారు.

పలువురికి ఎంఎల్ఏ పరామర్శ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంట సాల మండలంలో పలువురిని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శనివారం పరామర్శిం చారు. చిన్నకళ్లేపల్లిలో గ్రామ ప్రముఖులు, టీడీపీ నాయకులు కనగాల మల్లికార్జున రావు (బుజ్జి) ఇటీవల మతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తాడేపల్లిలో గ్రామ ప్రముఖులు, నవయుగ కంపెనీ జీఎం వీరంకి జలంచంద్రుడు ఇటీవల మతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పరిశే చలపతి, ఎంపీటీసీ తాడేపల్లి చిన్నా, తాడేపల్లి ఉప సర్పంచ్ కొడాలి లక్ష్మణరావు, టీడీపీ నాయకులు యార్లగడ్డ వీరభద్రరావు, పడమట శ్రీను ఉన్నారు.

'కొమ్మారెడ్డి'లో సబ్జెక్ట్ మోడల్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలోని కొమ్మారెడ్డి పాఠశాలలో సబ్జెక్ట్ మోడల్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్లో యుకెజి విద్యార్థిని, విద్యార్థులు ఇంగ్లీష్, మార్స్, ఇ.వి. యస్ సబ్జెక్ట్ లకు సంబంధించిన వివిధ రకాల ఆకతులను తయారు చేసి వాటి గూర్చి అందరికి వివరిస్తూ ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ ఇటువంటి ఎగ్జిబిషన్ల వల్ల విద్యార్థులలో ఆయా సబ్జెక్టులు నేర్చుకోవాలనే జిజ్ఞాస, సజనాత్మకత పెరుగుతాయని తెలియజేశారు. సెక్రటరి అండ్ కరస్పాండెంట్ కె.యస్.వి.జి శోభ, ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాస రావు, ప్రీ- ప్రైమరీ ఇంచార్జ్ పి. వెంకట లక్ష్మి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

కాల్వల మరమ్మతులు వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో వరదలకు దెబ్బతిన్న కాలువల మరమ్మతు పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సాగునీటి కాలువల మరమ్మతు, కాలువల్లో నీటి ప్రవాహం, సాగునీటి విడుదలపై జల వనరుల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లాలో ఇటీవల భారీ వర్షాలు వరదల కారణంగా జలవనరుల శాఖకు సంబంధించి కాలువలు, కరకట్టలు 235 చోట్ల దెబ్బతిన్నాయని వాటిలో సాగునీరు అందించడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన 70 చోట్ల మరమ్మతు పనులు పూర్తి చేశామని జలవనరుల శాఖ ఎస్.ఈ.గంగయ్య కలెక్టర్కు వివరించారు. మిగిలినవి కొన్ని మంజూరులు అవసరమై నందున వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఏలూరు రైవర్స్ కాలువల ఈఈ కే బాబు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో కృష్ణ తూర్పు డివిజన్లో మొత్తం 42 చోట్ల కాలువలు దెబ్బతిన్నాయని వాటిలో ఇప్పటివరకు 20 చోట్ల మరమ్మతు పూర్తి చేశామన్నారు..ఈ సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ ఈ గంగయ్య, డ్రైనేజ్ ఈ ఈ విజయలక్ష్మి, రైవర్స్ ఏలూరు కాలువల ఈ ఈ కె బాబు, కృష్ణ సెంట్రల్ ఈ ఈ కృష్ణారావు పలువురు డిఈలు, ఏ ఈ

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

సరైన ఆలోచనలతో ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రతిఒక్క విద్యార్థి సరైన ఆలోచనతో ఉన్నత భవిష్యత్తును పొందవచ్చని హైదరా బాద్కు చెందిన ప్రముఖ సైకాలజిస్ట్ అభిషేక్ సింగం శెట్టి అన్నారు. స్థానిక విజయ క్రాంతి జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇన్ స్పైరింగ్ యంగ్ మైండ్స్ అనే అంశంపై అవగాహన సదస్సు శనివారం జరిగింది. ఈ సందర్భంగా అభిషేక్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలను జ్ఞానాన్ని విద్య ద్వారా పొందుకోవాలని వివరించారు. విద్యార్థి దశ నుంచే నేర్చు కోవడంలో ఆశక్తితో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సైకాలజిస్ట్ అభిషేక్ సింగంశెట్టి

యాంటీ ర్యాగింగ్, సైబర్ క్రైమ్‌పై అవగాహన

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మైలవరం పట్టణ పోలీస్ వారి సంయుక్త సహకారంతో యాంటీ ర్యాగింగ్ సైబర్ క్రైమ్ అనే అంశాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మైలవరం డివిజన్ ఏసిపి వై ప్రసాద్‌రావు, సైబర్ క్రైమ్ సీఐ పి శ్రీనులు మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జీవితాలను నాశనం చేస్తుందని, దీనివలన విద్యార్థులు విలువైన జీవితాన్ని పాడు చేసుకుంటారని యువత ఆన్లైన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. ఎటువంటి సెక్యూరిటీ లేని యాప్స్‌ని మొబైల్లో ఉపయోగిస్తూ ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారని మోసగాళ్ల మనల్ని బెదిరించి మన నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. యువత ఇంటర్నెట్ సోషల్ మీడియాలో ఫొటోస్ పెట్టడం వల్ల సైబర్ నేరగాళ్లు వాటిని ఉపయోగించుకుని వివిధ నేరాలను చేయడానికి పాల్పడుతున్నారని అన్నారు. కాబట్టి నేటి యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ చంద్రశేఖర్, ప్రిన్సిపల్ అప్పారావు పాల్గొన్నారు.

కెవిఆర్ కళాశాల విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-నందిగామ: అఖిల భారత తాల్ సేన పోటీలలో నందిగామ కెవిఆర్ కళాశాల విద్యార్థి పాల్గొన్నారు. నందిగామ కాకాని వెంకటరత్నం కళాశాలలో థర్డ్ బి ఏ చదువు తున్న ఎన్ సి సి విద్యార్థి జి నాగ పవన్ కుమార్ ఈనెల రెండు నుండి 13 వరకు ఢిల్లీలో జరిగిన ప్రతిష్టాత్మక అఖిలభారత థాల్ సేన పోటీలో 17 ఆంధ్ర బెటాలియన్, ఎపి, తెలంగాణ డైరెక్టరేట్ తరపున ఆబ్ స్టాకాల్ ట్రైనింగ్ లో పాల్గొని విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన సందర్భంగా కళాశాలలో శనివారం అభినందన సభను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాయప్ప అధ్యక్షతన జరిగిన సభలో కళాశాల ప్రెసిడెంట్ యర్రంరెడ్డి బాబురావు, ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ పులి రజనీకాంత్ , అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది నాగ పవన్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కేతనకొండ గ్రామ సర్పంచ్, జానెట్ విద్యా సంస్థల అధినేత గా నళిని విన్ స్టన్ (ఆశాలత) గ్రామ ప్రజలకు అందిస్తున్న సేవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. విపత్కర పరిస్థితుల్లో గ్రామ ప్రజానికానికి అండగా నిలిచే నళిని విన్ స్టన్ కుటుంబం ఇప్పుడు వరదలతో అతలాకుతలం అయినా కొటికలపూడి, కేతనకొండ గ్రామ ప్రజలకు బాసటగా నిలిచారు. వరదల్లో మునిగిపోయిన గ్రామ కుటుంబాలకు నిత్యావసరాల సరుకులు అందజేసి తమ దాతత్వం మరోసారి చాటుకున్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో నళిని విన్ స్టన్ కుటుంబం ఇప్పుడు వరదల్లో సహాయ సహకారాలు అందించారు. యునైటెడ్ క్రిస్టియన్ చర్చ్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకులను మైలవరం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.

వరద బాధితులకు చేయూత

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎఫికోర్ - న్యూ ఢిల్లీ వారి స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో వరద బాధితులకు చేయూత నందించారు. ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో సుమారు 500 మంది వరద బాధిత కుటుంబాలకు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాదు శనివారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఇటీవల వచ్చిన అకాల వరదల వల్ల మైలవరం నియోజకవర్గంలో ఎంతో మంది నిరాశ్రయులయ్యారన్నారు. వరద బాధితులను ఆదుకుంటున్న స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులకు, దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

పోషకాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోన అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. శనివారం నందిగామ మండలం కేత వీరునిపాడు అంగన్వాడి కేంద్రాల్లో సూపర్వైజర్ వెంకటరవమ్మ ఆధ్వర్యంలో పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. అంగన్వాడి పెరటి ఆవరణలో బొప్పాయి అరటి మామిడి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎలిజిబెత్, మల్లీశ్వరి పాల్గొన్నారు.

వరద బాధితులకు రామ్‌కో సాయం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని మిట్టగూడెం కర్ల బజారులో వరద ముంపుకు గురైన బాధితులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సూచనలతో రామ్‌కో సిమెంట్స్ వారు వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నూకల కుమార రాజా మరియు రాంకో సిమెంట్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

'అమ్మ' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విజయవాడ: ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (1964) వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం విజయవాడ సున్నపుబట్టీలు సెంటరులోని అమ్మ కళ్యాణ మండపంలో ఎన్‌ఆర్‌ఐ మెడికల్ అకాడమీ సౌజన్యంతో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దాదాపు 300 మందికి ఉచిత రక్త, ఇ.సి.జి. ఇతర వైద్యపరీక్షలు చేశారు. డా. శీతాంశు ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు గారపాటి సతీష్ బాబు, జి.వి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, కోశాధికారి అన్నే శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు బొబ్బా నారాయణరావు,

యార్లగడ్డ సుబ్బారావు, ఎం.వి. ప్రసాద్, మిరియాల వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వాహనాలకు వేగంగా మరమ్మతులు

విజయవాడ: వరద ముంపుకు గురైన మోటార్ వాహనాలను రిపేర్లు చేసి త్వరగా బాధితులకు అందజేసే విధంగా రవాణాశాఖ చర్యలు తీసుకుంటుంది. విజయవాడలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న రవాణా కమిషనర్ కార్యాలయం నుండి ఒక పత్రిక ప్రకటనను విడుదల చేసింది. వరద ముంపుకు గురైన వాహనాలకు సంబంధించి ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను త్వరగా పొందేందుకు రవాణాశాఖ పర్యవేక్షిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ఇన్సూరెన్స్ కంపెనీలతో సమావేశాలు నిర్వహించి, సుమారు 4836 పాలసీదారులకు 1730.19 లక్షలను అందజేయడం జరిగింది. 65 సర్వీసింగ్ సెంటర్లలో 2258 వాహనాలు మరియు లోకల్ మెకానిక్‌ల సహాయంతో 4676 వాహనాలను రిపేర్ చేయించబడ్డాయి. వాహన రిపేర్లను త్వరగా పూర్తి చేసి యజమానులకు అందజేయడానికి రవాణాశాఖ కషి చేస్తోంది. ఇతర జిల్లాల నుండి 67 మంది మోటార్ వాహన తనిఖీ అధికారులను విజయవాడకు రప్పించి, ప్రతి ఐదు సర్వీసింగ్ స్టేషన్లకు ఒక ఎం.వి. ఇన్స్పెక్టర్‌ను కేటాయించి వాహనాల రిపేర్లను వేగవంతం చేయిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరద ముంపులో చిక్కుకున్న ప్రజలకు ఆహారం అందించడం, మరియు సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో రవాణాశాఖ కీలక పాత్ర పోషించింది.

భాగ్యనగర్ గ్యాస్ రూ.50 లక్షలు విరాళం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: వరద బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధికి 50 లక్షల రూపాయలు విరాళం అందించినట్లు భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్(బి.జి.ఎల్) మేనేజింగ్ డైరెక్టర్ రామ్ మోహన్ కర్నాటి తెలిపారు .శనివారం ముఖ్యమంత్రికి చెక్కు అందజేసినట్లు తెలిపారు కొన్ని రోజుల క్రితం హఠాత్తుగా జరిగిన వరద ప్రవాహం కి బడమేరు పొంగి కొన్ని ఊర్లను ముంచిన కారణంగా ఎంతో మంది నిరాశ్రయులయ్యారు అన్నారు . బాధితులు ఎవరైతే ఉన్నారో వారి సహాయార్థం కింద రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి 50 లక్షల రూపాయలు విరాళం అందుచేయడం జరిగింది. అన్నారు .వరదలు విపరీతంగా రావడం కొన్ని కుటుంబాలు రోడ్లు పాలవటం చాలా బాధ అనిపించిందని వారి సహాయార్థం కింద మాకు తోచిన విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి చెక్కును అందజేయడం జరిగిందని దానికి మేమెంతో సంతోషిస్తున్నామని. అన్నారు.విరాళం ఇవ్వడం మా బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ బి.జి.ఎల్ డైరెక్టర్ వై.ధనుత పాల్గొన్నారు.





'అమ్మ' రూ.26 లక్షలు సాయం

విజయవాడ: ఆంధ్ర మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) వరదబాధితులకు 26 లక్షల రూపాయల సాయాన్ని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌కు అందచేసింది. అమ్మ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు గారపాటి సతీష్ బాబు, ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, మాజీ అధ్యక్షులు బొబ్బా నారాయణరావు, యార్లగడ్డ సుబ్బారావు మంత్రి లోకేష్‌ను కలిసి సాయాన్ని చెక్కు రూపంలో అందచేశారు.

ఎల్ఐసి మాన్యుఫ్యాక్చరింగ్ ఫండ్ విడుదల

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పురాతన ఫండ్ హౌస్‌లలో ఒకటైన ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్, తయారీ థీమ్‌ను అనుసరించి ఓపెన్ ఎండ్ ఈక్విటీ స్కీమ్ అయిన ఎల్ఐసి ఎంఎఫ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫండ్‌ను విడుదల చేసినట్లు సంస్థ రీజనల్ కో ఆర్డినేటర్ ఎం.ఈశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. స్కీమ్ యొక్క ఎన్ఎఫ్ఓ ఈ నెల 20 నుండి సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడిందని,. అక్టోబర్ 4వ తేదీ వరకు తెరిచి ఉంటుంది అన్నారు.. స్కీమ్ కింద ఉన్న యూనిట్లు అక్టోబర్ 11న కేటాయించబడతాయిఅని తెలిపారు.

ఉత్కర్ష్ అవుట్‌లెట్లు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ బీఎల్) 15వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని 18 కొత్త బ్యాంకింగ్ అవుట్‌లెట్‌లను ప్రారంభించినట్లు సంస్థ చైర్మన్ ఫర్వీన్ కుమార్ తెలిపారు. నగరంలోని బ్యాంక్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లడుతూ విస్తరణతో మొత్తం (ఉత్కర్ష్ ఎస్ఎఫ్ బీఎల్) బ్యాంకింగ్ అవుట్‌లెట్‌ల సంఖ్యను 966కి తీసుకువచ్చిందని ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ పర్వీన్ కుమార్ గుప్తా చెప్పారు. వినూత్న కస్టమర్ కేంద్రీకత బ్యాంకింగ్ పరిష్కారాలను అందించడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ గోవింద్ సింగ్ మాట్లాడుతూ ఉత్కర్ష్ కోర్ ఇన్వెస్ట్ లిమిటెడ్ ప్రారంభం నుండి ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌గా మారడం వరకు, గత సంవత్సరాలుగా వృద్ధి, అభ్యాసం, నిబద్ధతతో కూడిన విజయమని వ్యాఖ్యానించారు.

గురజాడ జయంతి

విజయవాడ: సత్యనారాయణపురంలోని చిత్తరంజన్ గ్రేడ్-2 శాఖా గ్రంథాలయంలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలు శనివారం ముందుగా గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

నాళ్ల రంగారావు సేవలు ఆదర్శనీయం

తిరువూరు: విద్యాభివృద్ధి జరగాలంటే ప్రభుత్వంతో పాటు దాతలు కూడా సహకరిస్తేనే సాధ్యమవుతుందని తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుశీలరావు పేర్కొన్నారు. దానగుణం తక్కువ మందికి ఉంటుందని అలా చేసిన వారు ఎంతో సంతోషంగా ఆరోగ్యంగా జీవిస్తారని ఆయన తెలిపారు .తిరువూరు పుర ప్రముఖులు, వ్యాపారవేత్త నాళ్ళ రంగారావు ఉదారంగా తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కావలసిన పుస్తకాలు, కుర్చీలు, రైన్ వాటర్ శుద్ధి చేసే యంత్రాన్ని, ప్రొజెక్టర్, ఇన్వర్టర్, బ్యాటరీ, మైకు, స్పీకర్లను బహుకరించారు. దాదాపు లక్షన్నర విలువైన ఈ పరికరాలను ఆయన అందించిన సందర్భంగా శనివారం నాడు కళాశాలలో నాల రంగారావు కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సుశీలరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం ఎంతో వెచ్చిస్తోందని ప్రభుత్వంతోపాటు రంగారావు లాంటి వ్యక్తులు విద్య కోసం వారు వంతు ప్రయత్నం వారు చేస్తున్నారని కొనియాడారు. కళాశాలకు కావలసిన వివిధ రకాల

పరికరాలతో పాటు లైబ్రరీలో విద్యార్థులకు కావలసిన పోటీ పరీక్షల పుస్తకాలను సైతం ఆయన అందివ్వడం ఆయన దానగుణానికి నిదర్శనంగా పేర్కొన్నారు . సన్మాన గ్రహీత నాళ్ళ రంగారావు మాట్లాడుతూ కాలేజీకి కావాల్సిన వివిధ రకాల పరికరాలను అందివ్వటం ఆనందదాయకంగా ఉందని అన్నారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు వివిధ రకాల పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలను సమకూర్చడం కూడా సంతోషంగా ఉందని రంగారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మార్క్సిస్టు యోధుడు ఏచూరి

ఏడయ్యా ఏడి మా సీతారామ్ ఏచూరి ఏడని,
పేద ప్రజలందరూ అడుగుతున్నారయ్య,
ఎర్రజెండా సాక్షిగా అమరుడవయ్యావఅంటే,
నమ్మలేకున్నారు కార్మిక కర్షకులంతా
తరతరాల చరిత్రను అందించిన రూప శిల్పివి నీవు,
శ్రమ జీవుల ఉద్యమాలకు బాసటగా నిలిచి నవోడు,
ఉద్యమాలు ఊపిరి అంటూ ఎందరికో బోధించ వయ్యా,
సిద్ధాంతం పోరాటం నేర్పిన మహా జ్ఞానివి నీవు
నలుగురినీ కూడగట్టి నిద్రాహారాలు మరచి,
మార్చు లెనిన్ భావాలను యద యదలో నింపావయ్య
స్వార్థపరుల గుండెల్లో బాకువై నిలిచావయ్య
చేగువేరా భగత్ సింగ్ త్యాగాలకు అడ్డా నీవు,
కరుడుగట్టిన ఫాసిజాన్ని ఎదిరించే నిలిచావు
సరిహద్దుల్లో సైనికుడువై దేశ రక్షణకు నిలబడ్డావు,
దేశ ప్రజల ఐక్యతను భావాలతోటి బంధించావు
మన కష్టాన్నంతా ఎవడో కొల్లగొట్టుకుపోతుంటే,
పిడికిలెత్తి నిలిచావయ్యా విప్లవాన్ని రగిలించావు,
నీ కార్య దీక్ష మరువలేము
నువ్వు చేసిన త్యాగాలు విడువలేము,
ఎన్నటికీ మా మదిలో నిలిచే మార్క్సిస్టు యోధుడా ఏచూరి.

పి.అప్పన్న, ప్రజానాట్యమండలి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి

పలుచోట్ల 'ఇది మంచి ప్రభుత్వం'

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలోనే మచిలీపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధికి రోల్ మోడల్‌గా తీర్చి దిద్దుతానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం పరిధిలోని 24, 50వ డివిజన్ల పరిధిలో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ త్వరలోనే దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తా మన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతాం అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు, స్థానిక నాయకులు బండి రామకష్ణ, బాబా ప్రసాద్, ఇలియాస్ పాషా పాల్గొన్నారు .**ప్రజాశక్తి-ఘంటసాల :** ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ, ఆత్మగౌరవం ముఖ్యమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం ఘంటసాల గ్రామ పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం గ్రామసభ జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు విజయవంతం చేసిన సర్పంచులకు ప్రశంసాపత్రాలు అందచేశారు. అనంతరం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల రోడ్డును ఉపాధి నిధులు రూ.ఏడు లక్షలతో సీసీ రోడ్డుగా నిర్మించే పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, సర్పంచ్ బాణావత్తు వెంకటేశ్వరమ్మ, ఉప సర్పంచ్ అయినంపూడి భానుప్రకాష్, కష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకటరమణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** ఎన్నికలలో ప్రజల కిచ్చిన హామీలన్నీ చంద్రబాబు నాయుడు ఆద్వర్యంలో కూటమి ప్రభుత్వం దశల వారీగా అమలు చేస్తుందని టి.డి.పి సీనియర్ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు అన్నారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి 100రోజుల ఎన్డీఏ ప్రభుత్వంలో చేపట్టిన కార్యక్రమాలపై రూపొందించిన స్టిక్కర్లు, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కసుకుర్తి రంగామణితో పాటు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 100 రోజుల అభివద్ధి ఫలాలను శనివారం నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. అలాగే గ్రామ స్వచ్ఛత హి సేవా పక్షోత్సవాలు సంద ర్భంగా గుడ్లవల్లేరులో గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. సర్పంచ్ జ్యోతి, లవ కుమార్, గ్రామ కార్యదర్శి రమేష్, టిడిపి నాయకులు శివప్రసాద్, జానీ, సచివాల సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన :** మండలంలోని కాకర్లమూడి గ్రామంలో గ్రామ సర్పంచ్ పరస లక్ష్మి కామేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ వార్డు స్థాయిల్లో ప్రచారం నిర్వహించారు. సచివాలయ సిబ్బంది. కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే నగదు జమ : మంత్రి నాదెండ్ల

కంకిపాడు : రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, విని యోగదారుల వ్యవ హారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కంకిపాడు మండలం పునాదిపాడు రైతు సేవ కేంద్రంలోని ధాన్యం సేకరణ కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ధాన్యం కొనుగోలులో తలెత్తిన సాంకేతిక సమస్యలను దష్టిలో ఉంచుకొని మొబైల్ యాప్/ ధాన్యం సేకరణ పోర్టల్లో మార్పులు చేశామన్నారు. ఈ సంవత్సరం నుంచి రైతులు తమకు నచ్చిన రైస్ మిల్లును ఎంపిక చేసుకునే విధంగా ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఇక నుండి రైతులు అమ్మిన ధాన్యానికి 48 గంటలలోపే చెల్లింపులు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కష్ణా జిల్లా శాఖ అధ్యక్షులు పి. రాము ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ డికె బాలాజీని చాంబర్లో కలసి విజ్ఞప్తి చేశారు. కలక్టర్ ను కలిసిన వారిలో సంఘ జిల్లా కార్యదర్శి తోట వరప్రసాద్ కోశాధికారి సురేష్ నాయక్ ,ఉపాధ్యక్షులు జి శ్రీనివాసరావు, సాయిరాం నాయక్, పవన్ కుమార్, సహాయ కార్యదర్శులు ఎస్వివి రామారావు, వీరబాబు, బ్రహ్మానందబాబు, మచిలీపట్నం తాలూకా సభ్యులు పరమేశ్వరరావు, భాస్కర్, సలీంలు ఉన్నారు.

గుడ్లవల్లేరు మండలంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. జంగం కష్ణమూర్తి భార్య జంగం కళ్యాణి జ్ఞాపకార్థం ఆమె మనవడు నవీన్ కుమార్ 50 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే కొల్లి రాజేష్ ఆర్థిక విత్తనాలతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గుడివాడ లయన్స్ కంటి ఆసుపత్రి వారిచే ఉచితంగా 30 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో పదిమందికి శుక్లములు ఆపరేషన్ చేయించుకోవాలని సూచించారు.లయన్స్ క్లబ్ సభ్యులు పెరుమాళ్ళు, జే సుబ్రహ్మణ్యేశ్వర రావు, జే మోహన్ రావు, వి.వి సుబ్బారావు, పి వెంకటరావు, పి రవికుమార్, వై నాగేశ్వరరావు, పిచిట్టిబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** లయన్స్ క్లబ్ అఫ్ చల్లపల్లి -వి అర్ కె నగర్ ఆధ్వర్యంలో కోస్టల్ ఫీడ్స్ అధినేత క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కాట్రగడ్డ రామమోహనరావు సౌజన్యంతో స్థానిక నర్రా రమాదేవి సాయిబాబు లయన్స్ మల్టి పర్పస్ సర్వీస్ సెంటర్‌లో ఉచిత కంటి శుక్ల పరీక్ష శిబిరం శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో సాయి నేత్ర కంటి వైద్యశాల వైద్య సిబ్బంది 55 మందికి కంటి పరీక్షలు జరిపి 14మందిని ఐ ఒ ఎల్ ఆపరేషన్లు కు ఎంపిక చేశారు. క్లబ్ కార్యదర్శి కస్తూరి వెంకట వర ప్రసాద్, కోశాధికారి ముమ్మనేని నాని, నర్రా సాయిబాబు, కొక్కిలిగడ్డ మణి ప్రభాకర రావు పాల్గొన్నారు.

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడ : వరదల్లో సర్వం కోల్పోయిన అంగన్‌వాడీ హెల్పర్ల కుటుంబాలకు సిఐటియు ఆధ్వర్యంలో శనివారం స్థానిక శ్రీశ్రీ భవన్‌లో బట్టలు పంపిణీ చేశారు. దాతల సహకారంతో సిఐటియు సేకరించిన బట్టలు, దుప్పట్లను 150 కుటుంబాలకు నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్.సి.హెచ్ శ్రీనివాస్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్రజా మాట్లాడుతూ అంగన్‌వాడీలతో పాటు ఆశా, ఇతర రంగాల్లో నష్టపోయిన వారి కుటుంబాలను సిఐటియు పలు రూపాల్లో అదుకుంటుందని అన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం బాధిత ప్రజలను ఆదుకోవడంలో వైఫల్యం చెందిందన్నారు. వారాలు గడుస్తున్నా పరిహారం ఇవ్వడం లేదని అన్నారు. బుడమేరు వదరకు లక్షలాది మంది ప్రజలు, అంగన్‌వాడీ హెల్పర్స్ , ఇతర కార్మికులు నిరాశ్రయులయ్యారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వరద బాధితులకు 15 రోజులపాటు భోజనం వసతి కల్పించడంతో పాటు బ్టటలు, పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్.సి.హెచ్ శ్రీనివాస్, ఎన్టీఆర్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుప్రజ , సిఐటియు నాయకులు దోనేపూడి కాశీనాద్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గజలక్ష్మి, సిఐటియు జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

4 నుంచి మెగా ఫుడ్ బిజినెస్ ఎక్స్‌పో

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : క్రియేటర్ ఈవెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అక్టోబరు 4 నుండి 6వ తేదీ వరకు మూడు రోజులపాటు మెగా ఫుడ్ బిజినెస్ ఎక్స్‌పో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ హెూటల్ ఓనర్స్ అసోసియేషన్ ఆర్.వి. స్వామి అన్నారు.ఈ సందర్భంగా నగరంలోని ఓ హెూటల్‌లో శనివారం ఏర్పటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. కేటరర్స్ అసోషి యేషన్, ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ చాంబర్ ఆఫ్ కామర్స్, విజయవాడ హెూటల్స్ ఓనర్స్ అసోషియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. నగరంలోని ఎస్.ఎస్. కన్వెన్షన్ నందు ఈకార్యక్రమం జరుగుతుందని తెలిపారు.ఈ ఎక్స్‌పోలో రెస్టారెంట్ పెట్టాలనుకునే వారికి కమర్షియల్ కిచెన్ ఎక్విప్‌మెంట్, హౌస పర్పస్ కోసం హెూమ్ అప్లయెన్సెన్స్, ప్యాకింగ్ అండ్ సీలింగ్ మెషినరీ, ఆయిల్స్, మసాలాస్, పికిల్స్, ప్రొజన్ ఫుడ్స్, డ్రై ఫ్రూట్స్, కాఫీ మేకింగ్, బేకరీ ప్రొడక్ట్స్, వంటివి 120కిపైగా స్టాల్స్ ఉంటాయని తెలిపారు. ఈఎక్స్‌పో ఉదయం 10 గంటల నుండి రాత్రి 9.30 గంటల వరకు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో పలువురు హెూటల్ సోనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విద్యా కుటుంబం సహాయం

ప్రజాశక్తి-మోపిదేవి : నియోజకవర్గ విద్యా కుటుం బం వరద బాధితులకు అందించిన సహాయం అపూర్వమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టీ.కల్పలతారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు మేరకు నియోజకవర్గ విద్యా కుటుంబం సమీకరించిన రూ.29, 78,185లతో శనివారం రాత్రి మోపిదేవి మండలం కే.కొత్తపాలెంలో 360 వరద బాధిత కుటుంబాలకు వంట పాత్రలు, కుక్కర్లను ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అతిధులుగా విచ్చేసి అందచేశారు. ఈ సందర్భంగా వరద బాధితుల కోసం రూ.మూడు లక్షలు సేకరించి ఇచ్చిన ఎస్.వీ.ఎల్ క్రాంతి విద్యాసంస్థల చైర్మన్ దుట్టా ఉమామహేశ్వరరావును సత్కరించారు. జనసేన పార్టీ మోపిదేవి మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి, ఎంపిటీసీ మత్తి లత, మండల కో-ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, తెలుగు యువత రాష్ట్ర నాయకులు రావి రత్నగిరి, జనసేన గ్రామ అధ్యక్షులు మత్తి వంశీ, డెమొక్రటిక్ పిఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు జీవీఎస్ పెరుమాళ్ళు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.కనకారావు, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సాంబశివరావు, తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కైతేపల్లి దాస్, డెమొక్రటిక్ అప్సా అవనిగడ్డ డివిజన్ అధ్యక్షులు వి.శివనాగరాజు పాల్గొన్నారు.

నష్టపరిహారం కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి-పెడన : దేవుడు వరమిచ్చిన పూజారులు కరుణించని చందంగా అటు అధికారులు, ఇటు నాయకుల పనితీరు తయారయింది. ఫలితంగా ఆరుగాలం పండించిన రైతన్నలకు నిరాశ మిగులుతుంది. పట్టణ, మండల పరిధిలో 28 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి .వీటిల్లో 4340 ఎకరాల్లో 164 మంది రైతులకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారి రికార్డులు పేర్కొన్నాయి. ఈ మేరకు జాబితాను ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారం అందించాలన్న ఉద్దేశంతో ఉన్నప్పటికీ కింది స్థాయి నాయకులు అధికారులు అమ్యామ్యాలకు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది. అంతేకాకుండా డిసెంబర్లో కురిసిన మిచ్చాంగ్ తుఫాన్ కారణంగా మండల, రూరల్ ప్రాంతాల్లోనే రెవిన్యూ గ్రామాలు ఉన్నాయి వరి పంట 49 హెక్టార్లలో వేరుశనగ పంట పూర్తిగా నష్టం వాటిల్లిందని వ్యవసాయ, రెవెన్యూ అధికారులు నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. వీటిల్లో 40 శాతానికి పైగా ఇంకా రైతులకు అందాల్సి ఉంది. పంపించిన నివేదికలో తప్పులతలగులు అధికారుల జాప్యం కారణంగా దాదాపు 40 లక్షల పైగా వివిధ నగిలే రైతల రూపంలో నకిలీ రైతులకు జమ కావడంతో ఉన్నతాధికారులు వాటిని నిలిపివేశారు. దాదాపు పది నెలలు సమయం కావడంతో నేటికీ మిగిలిన రైతులకు నష్టపరిహారం అందలేదు. మళ్ళీ గత కొన్ని రోజుల క్రితం వచ్చిన వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎంతవరకు ప్రభుత్వం నుంచే నష్టపరిహారం అందుతుందో లేదా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నీట మునిగిన పంట పొలాలు (ఫైల్)

వరద పరిహారం... పరిహాసం

విజయవాడ ప్రజలను వరదల్లో ముంచిన ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తుంది. వారాలు గడుస్తున్నా...పరిహారం పట్ల పరిహాసమాడుతుంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో సర్వం కోల్పోయిన బాధితులకు ఈ నెల 17న పరిహారం పంపిణీ చేయడం జరుగుతుందని స్వయంగా రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించినప్పటికీ, నేటికీ అతీగతీలేకుండా పోయింది. ప్రజలకు జరిగిన నష్టమేమో అపారం కాగా...ప్రభుత్వం వెల్లడించిన పరిహారం కంటితుడుపు సాయంగా తయారైంది. సాయం ఏమో కానీ...జరిగిన నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేయడం (ఎన్యుమరేషన్), బాధితులను గుర్తించడం, ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేయడంలో కూడా పలు కిరుకిరులు జరుగుతున్నట్లు తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. రాజీవ్‌నగర్, రాధానగర్, ఎల్‌బిఎస్ నగర్, వాంబేకాలనీ, పైపుల రోడ్డు, శాంతి నగర్, ఉడా కాలనీ తదితర ఏరియాల్లో దెబ్బతిన్న ఆటో, ద్విచక్రవాహనదారులతో పాటు కార్లు, ఇతర అనేక రూపాల్లో నష్టపోయిన వారిని గుర్తించడానికి రూల్స్ ఒప్పుకోవని ...సంబంధిత అధికారులు నిరాకరిస్తున్నారు. ఎన్నడూ ఎరుగని బుడమేరు వరద ఉధృతికి రూ. లక్ష నుంచి ఐదారు లక్షలు ఆపైనా కూడా బాధిత ప్రజలు నష్టపోయారు. కానీ ప్రభుత్వం మాత్రం గ్రౌండ్ ఫ్లోర్‌కు రూ.25 వేలు, ఫస్ట్ ఫ్లోర్‌కు రూ.10 వేలు ప్యాకేజి తూతూమంత్రంగా వెల్లడించింది. అలాగే టు విల్లర్‌కు మూడు వేలు, ఆటోకు రూ. పది వేలు ప్యాకేజీ ప్రకటించినా... ఏ మూలకూ సరిపోని ఇవి ఇవ్వడానికి కూడా ప్రభుత్వానికి చేతులు రావడం లేదని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వారాలు గడుస్తున్నా...వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు నేటికీ చిల్లిగవ్వకూడా ఇవ్వలేదు.

ప్రభుత్వ ప్రచారం మాత్రం అంతా చేసేసినట్లుగానే...వరదపై యుద్ధం చేసినట్లు ప్రకటనలు గుప్పిస్తోంది. వరద నుంచి కాపాడే దగ్గర నుంచి వారికి ఏదో ఒక రూపంలో సహకారం (భోజనాలు, వైద్యం, ఇతర పలు రూపాల్లో) అందించే విషయంలో సిపిఎం లాంటి పార్టీలు, పలు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థల దాతృత్వంతో ఎంతో కొంత ఇలా ఉన్నామని, కానీ వరద పోయిందని ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద సాయం కింద దాతల నుంచి వందల కోట్లు మేర విరాళాల రూపంలో ప్రభుత్వానికి అందుతున్నా...ప్రకృతి విపత్తు కింద (జాతీయ విపత్తు) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేయాల్సిన నిధుల అంశంపై బాధిత ప్రజలతో పాటు పౌరసంక్షేమ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. రూ.6,880 కోట్లు వరద సాయం చేయాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరినా నేటికీ ఒక్క నయాపైసా కూడా విడుదల చేయలేదు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక్క రూపాయి కూడా బాధిత ప్రజలకు

వీక్షణం

ఇవ్వలేదు. అపరిశుభ్రత వాతారణం, కలుషిత నీరు, కరువైన రక్షిత మంచినీరు, అస్తవ్యస్తంగా తయారయిన డ్రైయినేజీ, విజృంభిస్తున్న విషజ్వరాలు, వారాల తరబడి కల్పోయిన పనులు, మూలనపడిన వాహనాలు, మరమ్మతులకు వేలకు... వేలు ఖర్చులు, ఇళ్ల శుభ్రం చేసుకోవడానికి కూడా వేలాది రూపాయలు ఇలా అనేక రూపాల్లో నష్టపోయి...కష్టాల్లో ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల పట్ల ప్రభుత్వం తీరు యమపాశంగా తయారయింది. బురద, మట్టి, వ్యర్థాలతో మేటవేసిన ఇళ్లను శుభ్రం చేసుకోవడానికి వేలకు వేలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇళ్ల చుట్టూతా నిలిచిపోయిన మురుగు, డ్రైయినేజి నీరు, ఇతర వ్యర్థాలు కలిసిపోయి అపరిశుభ్రత వాతావరణంలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. కనీసంగా వండుకోవడానికి కూడా వీలు లేక చిన్నారులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. బుడమేరు, కృష్ణానది వరదలకు లక్షల మంది వివిధ రూపాల్లో పెద్ద ఎత్తున నష్టపోయారు. అయితే వీరిని ఆదుకునే అంశంలో 'ప్రచారం జాస్తి...ఆచరణ నాస్తి' అన్న వైఖరితో ప్రభుత్వం వ్యవహరిస్తుంది. ప్రాణాలు దక్కితే చాలన్నట్లుగా వరదల్లో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో ప్రజలు వీధులుపాలయ్యి మూడు వారాలు గడిచినా ప్రభుత్వం నుంచి నేటికీ బాధితులకు పరిహారం అందలేదు.

– రాజు

మైమరిపించిన శ్రీశ్రీ సోదరీమణుల గానం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారీ సంగీత కార్యక్రమంలో భాగంగా స్టార్ హాస్పిటల్స్(హైదరాబాద్), శ్రీ శివరామయిఔష్ణ క్షేత్రం వార్ల సౌజన్యంతో శనివారం స్థానిక రామకోటిలో జరిగిన శ్రీ శ్రీ సోదరీమణుల కర్ణాటక గాత్ర సంగీత కచేరి ఆద్యంతం సంగీత రసామతాన్ని పంచుతూ జరిగింది. శ్రీయా శ్రీనివాస్, శ్రీజ శ్రీనివాస్ సోదరీమణులు పదేళ్ళ ప్రాయం నుంచే గాత్ర సంగీత కచేరీలు చేస్తూ మంచి గుర్తింపు పొందిన విద్వాంసులు. కార్యక్రమాన్ని సంస్థ ప్రధాన కార్యదర్శి సివి రావు పర్యవేక్షించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎంసి దాస్ శాస్త్రీయ సంగీతం విశిష్టతపై ప్రసంగించి సంగీత విద్వాంసులకు అభినందనలు తెలిపారు. మోదుమూడి సుధాకర్ కళాకారుల కషిని మనోధర్మాన్ని ప్రశంసిస్తూ ప్రసంగించారు.

నేడు తిరువూరులో ఏచూరి సంతాప సభ

ప్రజాశక్తి-తిరువూరు: సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్ తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు ప్రధాన వక్తగా హాజరవుతున్నారని చెప్పారు. సిపిఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వామపక్ష భావాలు ఉన్న ప్రతిఒక్కరు ఈ సభకు హాజరుకావాలని కోరారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇటీవల వరదల్లో నష్టపోయిన కార్యకర్తకు ఆర్థిక సాయంను ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జ్ బుద్ధ వెంకన్న శనివారం అందజేశారు. గుప్తా సెంటర్ 39వ డివిజన్ టిడిపి సీనియర్ కార్యకర్త అల్లం శెట్టి వరప్రసాద్ ఆటో వరద నీరులో మునగడంతో మరమ్మతుల నిమిత్తం బుద్ధా వెంకన్న ఆదేశాలతో కాంగ్రేగుల రవీంద్ర చేతుల మీదుగా రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ అధ్యక్షులు రేగళ్ల లక్ష్మణ, సురభి బాలు, రావుల ప్రవీణ్, పాయల రాజు, కర్రీ కిరణ్ కుమార్, పిళ్ల లోకేష్, ముద్దాన నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వరుణ్ మోటార్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: సమాజానికి ఉపయోగపడాలనే ఆలోచనతో లయన్స్ క్లబ్స్ వారితో వరుణ్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఉత్తమమైనవని లయన్స్ జిల్లా 316డి ఫస్ట్ వైస్ గవర్నర్ వి.వి.పి.ఎస్.ఆంజనేయులు చెప్పారు. లయన్స్ క్లబ్ విజయవాడ జూబ్లీ హరిత, వరుణ్ మోటార్స్ ప్రవేట్ లిమిటెడ్ సంయుక్తం ఆధ్వర్యంలో వరుణ్ మోటార్స్ అధినేత ప్రభు కిషోర్ పుట్టినరోజు సందర్భంగా బెంజి సర్కిల్ బందర్ రోడ్డులోని వరుణ్ మోటార్స్ దగ్గర పలు సేవా కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. రక్తదానం శిబిరం, మొక్కల పంపిణీ, అవయవదానం, కేన్సర్‌పై అవగాహనా ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ సమాజంలో నిజంగా సహాయం అవసరమైన వారిని గుర్తించి వారికి ఉపయోగపడేలా లయన్స్ క్లబ్ కార్యక్రమాలు ఉంటాయన్నారు. రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడమేనని చెప్పారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నామమాత్రపు ధరకు రక్తం అవసరమైన వారికి అందచేస్తారని రిటైర్డ్ పోలీస్ డీసీపీ డాక్టర్ టి.హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాస్ ప్రసాద్, యోగా గురువు అంకాల సత్యనారాయణ, కే సాయి బాబా, కాకాని శ్రీనివాస్, పొన్నాడ ఈశ్వరచారి పాల్గొన్నారు.

మహిళల్లో పెరుగుతున్న ఎండోమెట్రియల్ కేన్సర్

ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ ధర్మేంద్రకుమార్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ

అత్యంత సాధారణ స్త్రీ జననేంద్రియ క్యాన్సర్లలో ఒకటైన ఎండోమెట్రియల్ క్యాన్సర్ (గర్భాశయ క్యాన్సర్ అని కూడా చెబుతుంటారు) ఆంధ్రప్రదేశ్లో గణనీయంగా పెరుగుతోందని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ ధర్మేంద్ర కుమార్ తెలిపారు. ప్రపంచ గైనకాలజిక్ అంకాలజీ దినోత్సవం సందర్భంగా మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, నందు అవగాహనా సదస్సు జరిగింది. ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ ధర్మేంద్రకుమార్ మాట్లడుతూ ఒకప్పుడు పెద్ద వయసు మహిళలను ఎక్కువగా ప్రభావితం చేసే ఈ వ్యాధి ఇప్పుడు యువతులలో కూడా ఎక్కువగా నిర్ధారణ అవుతోంది. అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులు, ముఖ్యంగా విజయవాడ, తిరుపతి మరియు రాజమండ్రి వంటి నగరాల్లో, స్త్రీ జననేంద్రియ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని అని తెలిపారు . వీటిలోనూ ఎండోమెట్రియల్ క్యాన్సర్ పెరుగుతున్న ఆందోళనగా మారిందన్నారు. ఎండోమెట్రియల్ క్యాన్సర్కు సమర్థవంతంగా చికిత్స చేయడంలో, ముఖ్యంగా డా విన్సీ రోబోటిక్ సిస్టమ్ వంటి అధునాతన వైద్య సాంకేతికతల లభ్యతతో, తొలిదశ లోనే రోగ నిర్ధారణ యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ ధర్మేంద్ర నొక్కిచెప్పారు. రోగనిర్ధారణ అలస్యమైన ఎడల అది తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది." అని ఆయన హెచ్చరించారు. ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, రోబోటిక్ – సహాయక శస్త్ర శస్త్రచికిత్స వంటి అధునాతన చికిత్సా పద్ధతులను మెరుగ్గా స్వీకరించటం తక్షణ అవసరమని అన్నారు.

వరి పొలాల్లో ఇసుక మేట

ప్రజాశక్తి-వత్సవాయి: వత్సవాయి మండలంలోని కొత్త వేమవరం, పాత వేమవరం గ్రామాల పరిధిలో సుమారు రెండువ వేల ఎకరాలకు పైగా ఉన్న భూమి ఇక్కడ కాలువ కింద ఉన్న వరి మాగాళ్ల రికార్డు స్థాయిలో వచ్చిన వరదలకు కొట్టుకుపోయిన పొలాలు ఇసుక మాటేసి తీరని నష్టాన్ని కలిగించాయి. అదష్టవశాత్తు అరకొరగా మిగిలి ఉన్న పొలాలకు నీరు అందక భూమి నెర్రవే సి పొలాలు ఎండిపోతు రైతులు కన్నీరుగా వాపోతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నీటిని విడుదల చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ టిటి టోర్నీ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: మానసిక ఉల్లాసానికి నిలయంగా క్రీడలు దోహదపడతాయని రాష్ట్ర స్కూల్ కార్యదర్శి జి.భానుమూర్తి రాజు పేర్కొన్నారు. ఉమ్మడి కష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 అసోసియేషన్ ఆధ్వర్యంలో పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో శనివారం రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-19 టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భానుమూర్తి రాజు పాల్గొని టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 జిల్లాల నుండి బాలుర, బాలికల జట్లు పాల్గొనడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ టోర్నీలో ఎంపికైన రాష్ట్ర జట్టు లడక్ లో జరుగనున్న జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ టోర్నీలో పాల్గొంటాయని పేర్కొన్నారు. అంతకు ముందు క్రీడాకారులు చేసిన మార్చ్ పాస్ట్ అలరించింది. అనంతరం నిర్వాహకులు భానుమూర్తి రాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్

సి.ఎస్.ఎస్.ఎన్. రెడ్డి, డి.ఐ.ఈ.ఓ పి.బి.సోలమన్ రాజు, రాష్ట్ర స్కూల్ గేమ్స్ అసిస్టెంట్ సెక్రెటరీలు కె.రాధాకష్ణ, ఏపీ రాజు, టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి వి.రవికాంత, తదితరులు పాల్గొన్నారు. బాలుర టీమ్ విభాగంలో ఈస్ట్ గోదావరి ప్రథమ స్థానం, గుంటూరు ద్వితీయ స్థానం, కష్ణా తతీయ స్థానం సాధించారు. బాలికల విభాగంలో కృష్ణా ఛాంపియన్‌గా నిలువగా గుంటూరు ద్వితీయ, ఈస్ట్ గోదావరి తృతీయ స్థానం దక్కించుకున్నాయి.

సోనీ వైర్‌లెస్ ఇయర్‌బడ్స్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

కాంపాక్ట్ డిజైన్‌లో సోనీ యొక్క ప్రఖ్యాత నాణ్యమైన ధ్వనిని అందిస్తూ, డబ్ల్యూఎఫ్-సి510 ట్రూలీ వైర్‌లెస్ ఇయర్‌బడ్‌లను విడుదల చేసినట్లు సోనీ షోరూం మేనేజర్ కె. రవి శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ ఇయర్‌బడ్‌లు సరసమైన ధరలో మెరుగైన ఫీచర్‌లతో పాటు శక్తివంతమైన బ్యాటరీ జీవితాన్ని, అందిస్తుంది అన్నారు .సౌకర్యవంతమైన డిజైన్‌ను కలిగి, నీలం, పసుపు, నలుపు, తెలుపు రంగుల్లో లభిస్తాయి.అని తెలిపారు .ప్రత్యేక లాంచ్ ఆఫర్‌గా, సోనీ రూ. వెయ్యి అదనపు క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను అందిస్తోంది. అన్నారు. అక్టోబర్ 31 వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఛానెల్‌లలో ఎంపిక చేసిన క్రెడిట్ కార్డ్‌ల ద్వారా డబ్ల్యూఎఫ్-సి510 ఇయర్‌బడ్‌లపై రూ.3,990 ధరలో దీనిని పొందవచ్చు.అని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.